
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 27, మార్చి 2025 | 16 పేజీలు








2లో...

## దరఖాస్తులు పరిశీలించి పరిశ్రమలు మంజూరు చేయాలి

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



50 మంది విద్యార్థులు దాటిన పాఠశాలల్లో అమలు

ఒక్కొక్క పాఠశాలకు ఐదు కంప్యూటర్లు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2,314 ప్రాథమిక పాఠశాలలు

వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు

# సామర్థ్యాల పెంపు.. లక్ష్యంగా..

## ప్రాథమిక పాఠశాలలకు కంప్యూటర్లు

నేటి కంప్యూటర్ యుగంలో ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఆన్లైన్ ద్వారా కొనసాగుతున్నాయి. విద్యాశాఖకు సంబంధించి ప్రతి సమాచారం ఆన్లైన్ ద్వారా పొందుతున్నారు. ఒకవైపు విద్యాశాఖ అధికారులు మరోవైపు ఉపాధ్యాయులు విద్యార్థులు క్షణాల్లో ఆన్లైన్ ద్వారా సమాచారాన్ని పొందుతున్నారు. దీంతో కంప్యూటర్ విద్యకు ప్రాధాన్యత పెరిగింది. ప్రైవేటు పాఠశాలల్లో యాజమాన్యాలు కంప్యూటర్ విద్యను అమలు చేస్తూ విద్యార్థులను ఆకర్షించి విద్యార్థుల సంఖ్యను పెంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం

2లో..





నూతన విద్యా విధానంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అన్ని రకాల చర్యలను తీసుకుంటుంది. మూతపడిన పాఠశాలలను సైతం తెరిపించి మారుమూల గ్రామాల్లో కూడా ప్రభుత్వ పాఠశాలలను నడిపించాలని పట్టుదలతో ప్రభుత్వము ముందుకు సాగుతుంది. ప్రైవేటు విద్యావిధానానికి మించి ప్రభుత్వ విద్యా విధానము అమలు చేయాలని ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఈ క్రమంలోనే ప్రతి సంవత్సరం విద్యా విధానంలో సంస్కరణలను ప్రవేశపెడుతూ అమలు చేసే దిశగా చర్యలు చేపట్టింది.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)


# రెవెన్యూ లీలలపై.. విజిలెన్స్.. ఆరా!

## తహసిల్దార్‌లపై కలెక్టర్ సీరియస్

భువనగిరి, ప్రభాతవార్త :

జిల్లాలో కొంతకాలంగా చోటుచేసుకుంటున్న రెవెన్యూ అక్రమాలు అవినీతి లీలలపై విజిలెన్స్ విభాగం ఆరా తీస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. జిల్లా పరిధిలో కొంతమంది తహసిల్దార్‌ల పనితీరుపై అవినీతి ఆరోపణలు వస్తుండడంతో జిల్లా కలెక్టర్ సదరు తహసిల్దార్‌ల పనితీరుపై

2వ పేజీలో..



నెలకు 1650 టన్నుల బియ్యం పంపిణీ

పైలట్ ప్రాజెక్ట్ గ్రామాల్లో కొత్త రేషన్ కార్డులు...?

మూడు నెలలకు సరిపడా బియ్యం నిల్వచేసిన అధికారులు



2లో..

# సన్న బియ్యం పంపిణీకి.. రంగం సిద్ధం



నియోజకవర్గంలో 92,983 రేషన్ కార్డులు

హుజూర్నగర్ (గరిడేపల్లి), మార్చి 26, ప్రభాతవార్త :

హుజూర్నగర్ నియోజకవర్గంలో సన్న బియ్యం పంపిణీ చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో మూడు నెలల పాటు లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేసేందుకు

## సామర్థ్యాల పెంపు లక్ష్యంగా...

**(మొదటి పేజీ తరువాయి..)**

సైతం ప్రాథమిక పాఠశాలల్లో కంప్యూటర్ విద్యా విధానాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 50 మంది విద్యార్థులు దాటిన ప్రతి పాఠశాలకు ఐదు కంప్యూటర్లను కేటాయించి సామర్థ్యాల పెంపుకు కృషి చేయనున్నారు. జూన్ 1 నాటికి పాఠశాలల్లో కంప్యూటర్లను ఏర్పాటు చేసి విద్యా బోధన కొనసాగించాలని విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుంది. ఉచితంగా కంప్యూటర్ నేర్చుకునే అవకాశం కలుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపనున్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులు తల్లిదండ్రులకు కంప్యూటర్ల అమలు విషయమై తెలియజేసి చైతన్యపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ క్రమంలోనే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరి కంప్యూటర్ విద్యను నేర్చుకునే అవకాశం కలుగుతుంది. ఇందులో భాగంగానే ఈనెల 15 నుంచి ప్రయోగాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలో ఏక్ స్టెప్పు సంస్థ సహకారంతో కృత్రిమ మేధ(ఏ ఐ) టూల్స్ వినియోగిస్తూ ఇంగ్లీష్, గణితం పాఠాలను విద్యార్థులకు బోధిస్తున్నారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని విద్యాశాఖ ప్రారంభించింది. పాఠశాలల్లో ల్యాబ్స్ ఏర్పాటు చేశారు. మరో అడుగు ముందుకేసి ప్రభుత్వము 202526 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలోని మరిన్ని పాఠశాలల్లో అమలు చేయాలని నిర్ణయించింది. కంప్యూటర్లు అవసరమైనందున అందజేయనున్నారు. ఒకటి నుండి 5వ తరగతి వరకు గణితం సబ్జెక్టుల్లో ఏఐ పాఠ్యాంశాన్ని కూడా చేరుస్తున్నారు. రాష్ట్రంలో 50 మంది విద్యార్థులు దాటిన పాఠశాలలు 3,500 వరకు ఉన్నాయి. ఆయా పాఠశాలలకు కంప్యూటర్ను సరఫరా చేస్తారు. ఇప్పటికే ల్యాబ్స్ ప్రారంభించిన నేపథ్యంలో కంప్యూటర్లు ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఆయా సబ్జెక్టుల్లో విద్యాబోధన చేయనున్నారు. ఇప్పటికే డిజిటల్ క్లాసులను అమలు చేస్తున్న ప్రభుత్వము ఇకనుంచి కంప్యూటర్స్ ద్వారా కూడా ఆయా సబ్జెక్టుల్లో బోధన చేయనున్నారు. దీంతో విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెరుగుతాయని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2,314 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 700 ప్రాథమిక పాఠశాలలు, నల్లగొండ జిల్లాలో 1126 పాఠశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 488 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. 50 మంది విద్యార్థులు పైబడిన పాఠశాలలను గుర్తించి వచ్చే విద్యా సంవత్సరం నుండి కంప్యూటర్ విద్యా విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విద్యాశాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఇప్పటికే పలు పాఠశాలల్లో ల్యాబ్ లను ప్రారంభించిన సంగతి తెలిసిందే. రోజుకు రోజుకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రాధాన్యత పెరుగుతుంది. అందుకు అనుగుణంగానే నేటి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకుగాను ప్రభుత్వము విద్యారంగంలో సాంకేతిక పరంగా కూడా పలు కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. పాత విధానాలే కాకుండా విద్యాశాఖలో కొత్త విధానాలను సైతం ప్రవేశపెట్టి నేటి విద్యార్థుల అభిరుచులకు ఆకాంక్షలకు అనుగుణంగా బోధనా పద్ధతులను అమలు చేస్తూ ప్రభుత్వ విద్య తక్కువ ఏమి కాదంటూ నిరూపించుకునే పనిలో ప్రభుత్వం ఉంది. ఈ క్రమంలోనే వచ్చే విద్యా సంవత్సరం ప్రాథమిక పాఠశాల స్థాయి నుండే కంప్యూటర్ల ద్వారా పలు సబ్జెక్టులలో విద్యాబోధన చేసి విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది.

ఇది ఇలా ఉండగా ప్రతి జిల్లాలో వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంపులను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమాల అమలు విషయమై డీఈవోలు కలెక్టర్లతో సంప్రదించి ఏప్రిల్ 4 నాటికి నివేదిక అందజేయనున్నారు. అనంతరం7,8 తేదీలలో మేధో మధనం చేసి కార్యక్రమాల అమలు ప్రణాళికను నిర్ణయించేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తుంది. సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తేనే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి కంప్యూటర్లను ఏర్పాటు చేసి ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో కంప్యూటర్ బోధన చేసే అవకాశం ఉంటుంది.

# సన్న బియ్యం పంపిణీకి రంగం సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి..)**

అధికార యంత్రాంగం గోదాముల్లో నిల్వ చేసింది. ఈనెల 30 నుంచి రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేయనుంది. దీనికోసం సివిల్ సప్లై అధికారులు పంపిణీకి అవసరమైన బియ్యాన్ని సిద్ధం చేసినట్లు సమాచారం. హుజూర్ నగర్ నియోజకవర్గంలో 92, 983 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. వీరందరికీ ప్రతినెల 1650 టన్నుల దొడ్డుబియ్యం పంపిణీ చేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 188 రేషన్ దుకాణాలను నిర్వహిస్తున్నారు. వీటి ద్వారా లబ్ధిదారులకు రేషన్ బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తుంది. ప్రస్తుతం సరఫరా చేస్తున్న దొడ్డు బియ్యం లబ్ధిదారులు వినియోగించుకోవడంలేదని విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. అంతేకాక ప్రభుత్వం సరఫరా చేస్తున్న దొడ్డు బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తూ భారీ ఎత్తున అక్రమాలకు, అవినీతికి పాల్పడుతున్నట్లు గుర్తించిన పాలకవర్గం దొడ్డు బియ్యం స్థానంలో లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని అందిస్తే ఈ అక్రమ రవాణాకు అవినీతికి అడ్డుకట్ట పడుతుందనే భావంతో ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చింది. సన్న బియ్యం పంపిణీ ద్వారా లబ్ధిదారులు కూడా వినియోగించుకునే అవకాశం ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆలోచన చేసింది. దీంతో ప్రస్తుతం దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేసినందుకు మండలాల వారీగా రేషన్ దుకాణాలకు సరుకును చేర్చే పనిలో అధికారులు నిమగ్నమై ఉన్నారు. నియోజకవర్గంలోని హుజూర్నగర్ లో 39 రేషన్ షాపుల పరిధిలో 18,386 రేషన్ కార్డులు ఉండగా 317. 65 పన్నుల సన్నబియ్యం పంపిణీ చేయనున్నారు. మఠంపల్లి మండలంలో 30 రేషన్ షాపుల పరిధిలో 13,882 రేషన్ కార్డులు ఉండగా 249.302 టన్నులు, మేళ్లచెరువు మండలంలో 20 రేషన్ షాపుల పరిధిలో 11,707 రేషన్ కార్డులు ఉండగా 210.615 టన్నులు, చింతలపాలెం మండలంలో 21 రేషన్ షాపుల పరిధిలో 12 181 రేషన్ కార్డులు ఉండగా 210.43 టన్నులు, గరిడేపల్లి మండలంలో 32 రేషన్ దుకాణాల పరిధిలో 17వేల284 రేషన్ కార్డులు ఉండగా 298.011 టన్నులు, నేరేడుచర్ల మండలం లో 26 రేషన్ షాపుల పరిధిలో 11736 రేషన్ కార్డులు ఉండగా 201.37 టన్నులు, పాలక వీడు మండలంలో 20 రేషన్ దుకాణాల పరిధిలో 7837 రేషన్ కార్డులు ఉండగా 137.507 టన్నుల సన్న బియ్యాన్ని పంపిణీ చేయనున్నారు. ఇక వీటితోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కొత్త రేషన్ కార్డులకు అవకాశం ఇస్తున్నట్లు ప్రకటించిన విషయం విధితమే. దీనిలో భాగంగా తెల్ల రేషన్ కార్డులు లేని వారు కొంతమంది మీ సేవ ద్వారా, మరి కొంతమంది ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్నారు. ఈ దరఖాస్తులు ఇప్పటివరకు కొన్ని అప్రూవల్ గాగా మరికొన్ని పెండింగ్ లో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వం పథకాల అమలుకు పైలెట్ గ్రామాలను ఎంపిక చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ ఎంపిక చేసిన గ్రామాల్లో కొత్త రేషన్ కార్డులను అందించేందుకు అధికార యంత్రాంగం మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తుంది. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు పైలెట్ గ్రామాల పరిధిలో సుమారు 700 రేషన్ కార్డుల వరకు అప్రూవల్ అయినట్లు విశ్వసనీయ సమాచారం. హుజూర్నగర్ నియోజకవర్గం పరిధిలోని పైలట్ గ్రామాల్లో సుమారు 1000 నుంచి 1300 రేషన్ కార్డులు అప్రూవల్ అయినట్టు సమాచారం. అయితే ఇప్పటివరకు ఉన్న పాత రేషన్ కార్డుల వరకే సన్న బియ్యం పథకాన్ని అమలు చేస్తారా....? లేదా.... ఎంపిక చేసిన గ్రామాల్లో కొత్తగా అప్రూవల్ చేసిన రేషన్ కార్డు లబ్ధిదారులకు కూడా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తారా అనే విషయంపై ఇంకా కొలిక్కిరానట్టు అధికార వర్గాల ద్వారా తెలిసింది. దీంతో ఇప్పటివరకు ఉన్న పాత రేషన్ కార్డు లబ్ధిదారుల వరకే సన్న బియ్యం పంపిణీ చేయాలనే ఆలోచనలో కూడా ఉన్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది.కొత్త కార్డుల కోసం వేచి చూస్తున్న లబ్ధిదారులకు ఈ సన్న బియ్యం పథకం అమలు అవుతుందా...? అనే విషయం కోసం 30వ తేదీ వరకు వేచి చూడాల్సిందే....

## రెవె"న్యూ" లీలలపై విజిలెన్స్ ఆరా

**(మొదటి పేజీ తరువాయి..)**

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా ... ఇటీవల జిల్లాలో కొంతమంది తహసిల్దార్లు లేని భూములను ధరణి పోర్టల్లో సృష్టించడం, భూములకు సంబంధం లేని వ్యక్తులకు పట్టాల మార్పిడి చేయడం, చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లే రికార్డులకు తీసుకుని వచ్చి ఏకంగా పట్టాల మార్పిడి చేసి జిల్లా అధికార యంత్రాంగాన్నే కుదిపిసే తరహాలో సంఘటన వెలుగులోకి రావడంతో జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారుల పనితీరుపై ఆరా తీసే పనిలో నిమగ్నమయ్యారు. తహసిల్దార్ కార్యాలయాలను అకస్మిక తనిఖీలను అకస్మిక తనిఖీలు చేస్తున్న జిల్లా కలెక్టర్ నిషేధిత జాబితాలో ఉన్న భూములను పట్టాల మార్పిడి చేస్తున్నారా ..?, చనిపోయిన వ్యక్తుల భూములను వారసత్వ సభ్యులకు తెలియకుండా పట్టాల మార్పిడి చేయడమే కాకుండా క్షేత్రస్థాయిలో భూముల పరిశీలన జరపడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. యాదాద్రి జిల్లా పరిధిలోని ఒక తహసిల్దార్ కార్యాలయంలో పనిచేసే ఒక రెవెన్యూ సిబ్బంది ధరణి చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకుని అందిన కాడికి లక్షల రూపాయలు గుంజుతూ క్షేత్రస్థాయిలో భూముల పరిశీలనకు వెళ్లకపోయిన వెళ్ళినట్లు నివేదికలు తయారు చేస్తూ సదరు భూములను సమీపంలో గల రైతులను తహసిల్దార్ కార్యాలయాలకే రప్పించుకుని సంతకాలు తీసుకుంటూ తహసిల్దార్లనే తప్పుదారి పట్టించిన సంఘటనపై నేరుగా జిల్లా కలెక్టర్కు ఫిర్యాదులు వెళ్ళాయి. ఇటీవల రాజాపేట, యాదగిరిగుట్ట, ఆలేరు, భూధాన్పోచంపల్లి, అడ్డగూడూరు, గుండాల, తదితర మండలాల్లో తప్పుడు తడకల రికార్డులను సృష్టిస్తూ అడ్డగోలుగా అందిన కాడికి దోచుకోవడమే కాకుండా భూములకు సంబంధం లేని వ్యక్తులకు పట్టాల మార్పిడి చేస్తున్నారన్న ఆరోపణలతో కూడిన ఫిర్యాదులు జిల్లా ఉన్నతాధికారులకు చేరినట్లు విశ్వసనీయంగా తెలిసింది. జిల్లా కలెక్టర్ ఒకవైపు రెవెన్యూ సమస్యలకు చెక్ పెట్టేందుకు ఎప్పటికప్పుడు రెవెన్యూ అదనపు కలెక్టర్ సారధ్యంలో ప్రత్యేక సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ అనేక మార్గదర్శకాలను జారీ చేస్తున్నా కొంతమంది రెవెన్యూ శాఖలో పనిచేసే సిబ్బంది ధరణి లొసుగులను ఆసరాగా చేసుకుని గ్రామాల్లో మరిన్ని భూ వివాదాలకు తెర లేపుతున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇటీవల బీబీ నగర్ మండలంలో ఇండ్ల స్థలాలకు ప్లాట్లుగా కేటాయించిన భూమినే పట్టాల మార్పిడికి జిల్లా కలెక్టర్కు సిఫార్సు చేయడంతో సదరు తహసిల్దార్ను జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ చేసిన విషయం పాఠకులకు విధితమే. గత కొంతకాలంగా జిల్లా పరిధిలోని కొంతమంది రెవెన్యూ అధికారులు అమాయక ప్రజలను తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిప్పుకుంటూ భూ సమస్యల పరిష్కారం కోసం ధరణి పోర్టల్లో మీ సేవా కేంద్రాల ద్వారా అర్జీలు పెట్టుకున్నా తిరస్కరణకే గురి చేస్తున్నారు. విసిగి వేసారి తులమో, పణమో రెవెన్యూ అధికారులకు ముట్టచెపితే తప్ప రెవెన్యూ గ్రీవెన్స్ సమస్యల నివేదికలు జిల్లా అధికారులకు చేరడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా భూ సేకరణలో భాగంగా ప్రభుత్వం సేకరించిన భూమికి బదులు రెట్టింపు భూమిని ధరణి పోర్టల్ పహాని రికార్డుల్లో సరి చేయాలని యేండ్ల తరబడి నుంచి గుండాల మండలంలోని వ్యవసాయ రైతాంగం మండల కేంద్రాలకు వచ్చే అధికారికెల్లా మొర పెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. ఫలితంగా ఒక సర్వే నెంబర్లో ఉండాల్సిన విస్తీర్ణం కంటే అదనంగా ఒక సెంటు భూమి నమోదు అయిన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే రైతు భరోసా నిదులు సైతం రైతుల ఖాతాల్లో జమకు నోచుకోకుండా పోయింది. జిల్లా పరిధిలో తహసిల్దార్ కార్యాలయంలో చోటు చేసుకుంటున్న తప్పుడు రికార్డుల మార్పిడి, అమాయక ప్రజల నుంచి ఏ స్థాయి నుంచి ఎవరి ద్వారా ముడుపులు గుంజుతున్నారన్న కోణంలో విజిలెన్స్ శాఖ ఆరా తీస్తుంది. తప్పులు చేసిన అధికారులను వదిలిపెట్టి తప్పులను ప్రోత్సాహించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులపైనే కేసులు నమోదు చేయడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## దరఖాస్తులు పరిశీలించి పరిశ్రమలు మంజూరు చేయాలి

**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

నూతన పరిశ్రమల కొరకు పెట్టిన దరఖాస్తులను పరిశీలించి మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలోడిఐపిసి,టి.ఎస్ ఐ పాస్ సమావేశం సంబంధిత అధికారులతో నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ వివిధ పరిశ్రమలకు సంబంధించిన అనుమతుల గురించి కలెక్టర్ సమీక్షించారు. ఫిబ్రవరి 1 నుండి నేటి వరకు 14 పరిశ్రమల కొరకు దరఖాస్తులు వచ్చినవని 109.30 కోట్ల పెట్టుబడులతో స్థాపించడానికి వివిధ శాఖల నుండి అనుమతుల కొరకు దరఖాస్తు చేసుకు కున్నారని వాటిని సంబంధిత అధికారులు పరిశీలించి సకాలంలో మంజూరి చేయాలని కలెక్టర్ ఆదేశించారు ఈ పరిశ్రమలు స్థాపించడం ద్వారా సుమారు 500 మందికి ఉపాధి కల్పించడానికి ఆస్కారం కలుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ(డి ఈ టి టి) స్కీం ద్వారా నిరుద్యోగులు మొబైల్ యాప్ లో రిజిస్టర్ చేసుకోవాలని అట్టి వారి నైపుణ్యాన్ని బట్టి పరిశ్రమలు ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు డీట్ మొబైల్ యాప్ లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని పరిశ్రమలన్నీ తమ అవస రాలకు తగ్గట్టుగా ఖాళీగా ఉన్న ఉద్యోగ వివరాలను డీట్ మొబైల్ యాప్ నందు చూపించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా వివిధ గ్రామపంచాయతీ సెక్రటరీల పెండింగ్ లాగిన్ సమస్యలను క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి ఇంటర్నెట్ ఇంటెర్న్షిప్ స్కీం రెండవ దశలో రిజిస్టర్ చేసుకోవడానికి గడువును ఈనెల 31 వరకు పొడిగించినందున నిరుద్యోగులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈ ఓ వివి అప్పారావు, డిపిఓ యాదగిరి, ప్రకాష్ రెడ్డి ఎంవిఐ, రామకృష్ణ పిసిబి ,సంతోష జెడ్ ఎమ్ టి జిఐఐసి సీటిఓ యాదగిరి, ఎల్డీఎం బాపూజీ, పిడి ఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, డిటిడిసి శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట మార్వాడి జై భవాని జువెలర్స్ కేసును చేదించిన పోలీసులు

నిందితుల నుండి బంగారం వెండి రికవరీ చేసి సీజ్ చేసిన పోలీసులు

నిందితులను రిమాండ్ చేసిన పోలీసులు..



**యాదగిరిగుట్ట మార్చి 26 ప్రభాతవార్త:** ప్రజలను మోసగించి బంగారంతో పారిపోయిన జై భవాని జువెలర్స్ యజమానులు జితేందర్ లాల్, మధు రాములు పట్టుకున్న యాదగిరిగుట్ట పోలీసులు... యాదగిరిగుట్ట సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట లోని జై భవాని జువెలర్స్ యజమానులు జితేందర్ లాల్, మధు రాములు ప్రజలను చీటింగ్ చేసి బంగారంతో పారిపోయిన కేసు విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా నిందితులను చిట్యాల వద్ద పట్టుకుని వారి వద్ద నుంచి ఒక కేజీ 085 గ్రాముల బంగారం రికవరీ చేయడం జరిగింది అని తెలిపారు. నిందితుల వద్ద ఒక కేజీ 946 గ్రాముల బంగారంను సౌత్ ఇండియా బ్యాంకు లో ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది అని తెలిపారు. నిందితులు బ్యాంకులో ఉంచిన బంగారంను సీజ్ చేయుటకు ఇప్పటికే బ్యాంకు వారికి ఆదేశాలు పంపడం జరిగింది అని తెలిపారు. అంతేకాకుండా నిందితుల వద్ద 64 కేజీల 620 గ్రాముల వెండి ఆభరణాలను సీజ్ చేయడం జరిగింది. ఇట్టి బంగారు మరియు వెండి ఆభరణాలను కోర్టు లో డిపాజిట్ చేయడం జరుగుతుంది అని తెలిపారు. నిందితుల కారును సీజ్ చేసి నిందితులను రిమాండ్ చేసినట్టుగా తెలిపారు..

## ప్రభుత్వం అందిస్తున్న ఆయిల్ ఫామ్ తోటలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మండల కేంద్రంలో ఆయిల్ పామ్ పై రైతులకు అవగాహన సమావేశం

సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి



**పెద్ద అడిశర్ల పల్లి, 26 మార్చి,ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా పిఏ పల్లి మండలంలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించే సమావేశాన్ని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్, నల్గొండ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి రెడ్డి హాజరయ్యారు,ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ డా. కె. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ తెలంగాణ రైతులకు వరం' అని, ప్రతి రైతు కేవలం ఒక పామ్ ఆయిల్ మీదనే ఒక ఎకరానికి రూ. 1 లక్ష నికర ఆదాయం పొందవచ్చు అని, అంతేకాకుండా, అంతర పంటలు వేసినట్లయితే, అదనంగా మరో రూ. 4050 వేల రూపాయల వరకు పొందవచ్చు అని సూచించారు. దేశంలో ప్రస్తుతం 10.5 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోంది. ఇందులో 6.5 లక్షల ఎకరాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉండగా, 2.03 లక్షల ఎకరాలు తెలంగాణలో ఉన్నాయి. దేశంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధికంగా ఆయిల్ పామ్ సాగు తెలంగాణ లోనే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు భారీ ప్రోత్సాహకాలను అందిస్తోంది. బిందు సేద్యం సబ్సిడీ (బీసీ మరియు ఓసీ లకు 100!!, బీసి మరియు ఓసి లకు 90!!), దానితో పాటు మొక్కల కొనుగోలుపై కూడా ప్రభుత్వం సబ్సిడీ నీ అందజేస్తుంది (మొక్కకి 20 రూపాయలు కడితే సరిపోతుంది). అదే విధంగా ప్రతి ఎకరానికి రూ. 4200 నిర్వహణ ఖర్చును కూడా అందిస్తోంది. కాబట్టి రైతులు సమయాన్ని వృధా చేసుకోకుండా తక్షణమే పామ్ ఆయిల్ తోటలను వేయాలని" ఆయన సూచించారు,ఈ సమావేశంలో ఆయిల్ పామ్ ఉత్పత్తి సాంకేతికతను రైతులకు వివరించారు. అలాగే ఆయిల్ పామ్ వాటి అంతర పంటలు అయినటువంటి కోకో, మిరియాలు పంటల పై స్పష్టమైన అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో ఫీల్డ్ ఆఫీసర్ ప్రకాష్ రైతులకు మొక్కల నమోదు, సాగు విధానం గురించి విలువైన సమాచారం అందించారు. వారి మాటలు మిగతా రైతులను ప్రోత్సహించాయి. సమావేశం ముగిసే సరికి గ్రామంలోని కొంత మంది రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకొచ్చి, అవసరమైన పత్రాలను మా ఫీల్డ్ సిబ్బందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో గణపురం శంకర్, మాజీ సర్పంచ్ గొర్ల సైదమ్మ శ్రీనివాస్,ఫీల్డ్ సిబ్బంది రవి, చెన్నయ్య పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: కుందూరు వెంకటరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 26:** గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి అన్నారు. బుధవారం అనుముల మండలం పేరూరు గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి మంజూరైన ఐదు లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్కే గౌస్ బాబా, శ్రీ స్వయంభూ సోమేశ్వర దేవాలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, నకిరేకంటి సైదులు మాదిగ, పేరూరు



గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జానపాటి రామలింగ యాదవ్, గ్రామ కార్యదర్శి జానీ బాబా, జానీ పాషా, పసుల రవీందర్ యాదవ్, ఎస్ కే మేస్త్రి అజ్గర్, చన్నగల్ల యేసు, కొండూరు శోభన్ బాబు, తోట శ్రీధర్, కరెంట్ జానీ, మోహన్ శర్మ, అక్బర్, ఖలీల్, పసుల ఏడుకొండలు, మదార్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలి: క్రిస్,దరోట

**హాలియా, ప్రభాతవార్త,మార్చి 26:** విద్యార్థులు కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంపొందించుకున్నట్లయితే ప్రపంచంలో ఎక్కడైనా రాణించవచ్చని అమెరికా ఇంజనీయర్ లు క్రిస్, ధరోట లు అన్నారు. బుధవారం శ్రీశైలం పుణ్యక్షేత్రం దర్శించుకుని తిరిగు ప్రయాణంలో హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే భాష పై పట్టు ఉన్నట్లతే కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రపంచం లోని వివిధ దేశాలలో తమకు సాఫ్ట్ వేర్ కంపెనీలు ఉన్నాయని నైపుణ్యం కలిగిన విద్యార్థులకు తమ కంపెనీలో అవకాశాలు కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు, ప్రధానోపాధ్యాయులు మొదాల రవీందర్, యన్.గోపి నాయర్, మహమ్మద్ కరీం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారులకు మంచినీళ్లను అందించడానికి ప్రాధాన్యత ఇవ్వండి

పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డి టిమాచన రఘునందన్



**నల్గొండ ప్రభాతవార్త మార్చి 26** బుధవారం నాడు సాగర్ రోడ్డులో పెట్రోల్ బంకులను తనిఖీ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూవేసవి ని దృష్టి లో పెట్టుకని వినియోగదారులకు మంచి నీళ్ళను అందించడానికి ప్రాధాన్యం ఇవ్వాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ పెట్రోల్ బంకు యాజమాన్యాలకు సూచించారు. వినియోగ దారులు పెట్రోల్ బంకు కు వచ్చినపుడు వివిపి గా పరిగణించాలని,అలాగే "మంచి నీళ్ళు తాగండి" అని మర్యాద గా అడగటం వల్ల వినియోగదారుల ఆదరణ అధికం అయ్యే అవకాశం లేకపోలేదని రఘునందన్ అభిప్రాయ పడ్డారు. వేసవి దృష్టి లో పెట్టుకొని వినియోగదారులు కూడా పెట్రోల్ బంక్ ల్లో మంచి నీళ్ళు తాగడం మంచిదని రఘునందన్ వినియోగదారులకు సూచనలు చేశారు

# నేరాలు-దారుణాలు

## ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడి బాలుడి మృతి

**నూతనకల్.. మార్చి 26 ప్రభాతవార్త.**



.ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడి బాలుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బొప్పని రిషి (10) తండ్రి సురేష్ (లేట్) తన (బంధువు) బావ కల్లేపల్లి పవన్ తండ్రి లింగయ్య బైక్ (ఏపి 20 ఏకే 7790) పై కలిసి చిన్ననెమిల ఎక్స్ రోడ్డుకు వెళుతుండగా మిర్యాల గ్రామంలోని చెరువు కట్ట సమీపంలో పవన్ నడుపుతున్న బైక్ అదుపుతప్పి రోడ్డు పై స్కిడ్ కావడంతో వెనకాల కూర్చున్న రిషి రోడ్డుపై పడడంతో తలకు బలమైన గాయం కావడంతో సూర్యాపేట ఆసుపత్రికి తరలించగా అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.రిషి తల్లి సుజాత ఫిర్యాదు మేరకు నిర్లక్ష్యంగా బైక్ నడిపిన పవన్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేంద్ర నాథ్ తెలిపారు.

## ఉరేసుకొని ఆత్మహత్య

**నడిగూడెం, మార్చి 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన దేవరంగుల ఎల్లయ్య(39) బుధవారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. మానసిక సమస్యలతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి తండ్రి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మల్ల గూడెంకు చెందిన యువకుడు హరిబాబు ఆత్మహత్య

**రాజాపేట, మార్చి 26 ప్రభాతవార్త** రాజాపేట మండలం మల్ల గూడెం గ్రామానికి చెందిన రెడ్డబోయిన హరిబాబు ఎలియాస్ అభి 19 ఆత్మహత్య చేసుకున్న విషయం బుధవారం వెలుగులోకి వచ్చింది. ఏఎస్ఐ మైసయ్య, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 21వ తేదీన రెడ్డబోయిన హరిబాబు ఇంటి నుండి వెళ్లిపోగా, హరిబాబు తండ్రి మల్లేశం గ్రామస్తులు వెతకగా జాడ తెలియకపోవడంతో 24వ, తేదీ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఏఎస్ఐ మైసయ్య మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. కాగా బుధవారం ఉదయం ఊరి పొలిమేరలోని మొల్ల గుట్ట వద్ద వేప చెట్టుకు తాడుతో హరిబాబు ఉరేసుకున్నట్లు గుర్తించారు. ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు తెలుపగా శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ మైసయ్య చెప్పారు.

## నూతన సీఐ గా బాధ్యతలు..

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చ్ 26** నాగార్జునసాగర్ నూతన సి ఐ గా బి శ్రీను నాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.!! ఇక్కడ పనిచేసిన సీఐ బీసన్న నల్గొండ ఎస్పీ ఆఫీసుకు బదిలీపై వెళ్లగా, నల్గొండ డి.ఎస్.పి ఆఫీస్ నుంచి బీ శ్రీను నాయక్ నాగార్జునసాగర్ కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా సర్కిల్ పరిధిలోని శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానన్నారు.


**IN THE COURT OF HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT L.B.NAGAR**
**O.P.No.134 of 2019**

Between:
**D. Ansuja and others** ...**Petitioners**
AND
**Korra Srinu and others** ...**Respondents**

To
**Korra Srinu** S/o. Phakir, Aged about 22 years, Occ: Driver, R/o.Inzapur, BN Reddynagar, Vanasthalipuram, Sagar Road, R.R. District, N/o.Chillapuram Village, Narayanpuram Mandal, Yadadri, Nalgonda District.
....**Respondent No.1**

Please take notice that the above Petitioners filed the Petition claiming compensation under Motor Vehicle Act against the Respondents herein and the same is coming up for your appearance and for filing counter before the above said Hon'ble Court on **16.04.2025 at 10.30 A.M.**

You are therefore hereby requested to appear and file counter before the above said Hon'ble Court on the above said date and time, otherwise you will be set exparte and the Hon'ble Court proceed with the case in your absence.

// By order of the Court//

**Sd/- Krishna Namala**
**Advocate**
R/o. H.No.2-3-64/1/16/A, Namala Nilayam, Tirumala Nagar, Amberpet, Hyderabad-500013
**Cell No.8121909090**
**Counsel for the Petitioners**

# ధాన్యం కొనుగోలుకు అధికారుల సన్నద్ధం

*నడిగూడెం, మార్చ్ 26, ప్రభాతవార్త:*
జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ యాసంగిలో జిల్లాలో 4,73,739 ఎకరాల్లో సాగు చేశారు. 12 లక్షలు పెట్టి టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. 4.07 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించారు. ఈ మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి సౌకర్యాలను కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఏప్రిల్ మొదటి వారం నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసేలా సివిల్ సప్లై అధికారులు కసరత్తు ప్రారంభించారు. చలికాలం కావడంతో తేమశాతంతో ఇబ్బంది ఉండని కారణంగా వరి కోసిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. సన్న రకం దొడ్డ రకం దాన్యం దిగుబడి 12 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని అధికారులు అంటున్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు, ఐకెపి, డీసీఎంఎస్ ఇతరుల ద్వారా ఎన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి అనే విషయమై అధికారులు కసరత్తు చేస్తున్నారు. రెండు మూడు రోజుల్లో నిర్ణయం తీసుకొని కేంద్రాలను ప్రారంభించనున్నారు. సన్న రకం ధాన్యానికి బోనస్ ఇస్తున్నందున సన్న రకం ధాన్యం కొనుగోలుకు ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించనున్నారు. జిల్లాలో ప్రస్తుతం 25 లక్షల గన్ని బ్యాగులను కూడా అందుబాటులో ఉంచారు. అవసరాన్ని బట్టి మిగిలిన గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచనున్నారు. అకాల వర్షాలు కురిస్తే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు.




## స్కూల్ అసిస్టెంట్ పోస్టులను బీఈడీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలి.



*కోదాడ, మార్చ్ 26, ప్రభాతవార్త:*
ఉపాధ్యాయ ఖాళీల భర్తీలో స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని బిఈడి అభ్యర్థుల నియోజకవర్గ అధ్యక్షుడు శివాజీ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ పరిధిలోని బాపూజి శాఖ గ్రంధాలయం ఎదుట బుధవారం పదోన్నతుల ప్రక్రియకు వ్యతిరేకంగా అభ్యర్థులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ ఎస్జీటీ టీచర్లకు 70శాతం మేర పదోన్నతులు కల్పించడంతో బీఈడి అభ్యర్థులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. టీచర్ పోస్టుల ఖాళీలలో 30 శాతం మాత్రమే నేరుగా భర్తీ చేస్తూ, 70 శాతం ఖాళీలు పదోన్నతులు కల్పిస్తుండం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ రాష్ట్రంతో సహా ఇతర రాష్ట్రాల మాదిరిగా 70 శాతం స్కూల్ అసిస్టెంట్ పోస్టులను బీఈడీ అభ్యర్థులతోనే నింపుతున్నట్లుగా, మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని కోరారు. పదోన్నతుల అంశంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుని బీఈడీ అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు. సమస్యను పరిష్కరించకుండా ఇదే విధాన కొనసాగిస్తే రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. బీఈడీ అభ్యర్థులు రాంబాబు, శ్రీను, సందీప్, నరేష్, శోభ, సారిక, సుమ, తులసి, రమేష్ శ్రీరాములు, శ్రీకాంత్, రామారావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక



*నడిగూడెం, మార్చి 26, ప్రభాతవార్త:*
స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులంతా రంజాన్ మాసంను పురస్కరించుకొని ముస్లిం లకు బుధవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. మతసామరస్యానికి ప్రతీక అన్నారు. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైంది అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ సలీం షరీఫ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఖలీల్ అహ్మద్ జానీమియా శోభన్ బాబు మోలానా శ్రీదేవి అశోక్ గౌడ్ వి ఎల్ ఎన్ చారి, కత్తి వెంకటేశ్వర్లు అహల్యాదేవి పర్వతాలు వెంకటేశ్వర్లు లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయాలి

*చండూరు రూరల్,26మార్చి,ప్రభాతవార్త:*
2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను విస్మరించిందని బిజెపి మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు అన్నారు.బుధవారం చండూరు మండలంలో గల చామలపల్లి గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అర్హులనుండి ధరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు,బిజెపి యువమోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి,సోమ నరసింహ, భూతరాజు శ్రీహరి,తడకమల్ల శ్రీధర్,చామలపల్లి గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## యువత ఆన్ లైన్ బెట్టింగ్ కు బానిస కావొద్దు

*మునగాల మార్చి 26 ప్రభాతవార్త*



యువత, విద్యార్థులు ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ యాప్ లకు అలవాటు పడి అప్పుల పాలై జీవితాలు నాశనం చేసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని బీసీ యువజన సంఘం అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ అన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్లలో బెట్టింగ్ కు పాల్పడి ఆన్లైన్ గేమ్స్ ఆడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అన్న భ్రమలో యువత విద్యార్థులు బెట్టింగ్ యాప్స్ కి బానిసలుగా మారి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా పెట్టి తప్పుడు మార్గంలో పయనించకుండా జాగ్రత్త వహించాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలపై కోటి ఆశలతో రెక్కలు ముక్కలు చేసుకుని ఉన్నతమైన విద్యలు చదివించి ఉద్యోగాలలో స్థిరపడతారని ఆశతో ఉన్నారని అలాంటి గొప్ప తల్లిదండ్రుల ఆశలు నిరాశలు చేయవద్దని తెలిపారు. యువత పెడదారిని వదిలి సన్మార్గంలో నడిచి తల్లిదండ్రుల, పెద్దల గురువుల మాటలు విని ప్రయోజకులుగా ఎదగాలన్నారు. పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించినప్పుడు తల్లిదండ్రులతో పాటు సమాజం లోని ప్రతి ఒక్కరూ మనల్ని గౌరవిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణయ్ బాలు సురేష్ తదితరులు పాల్గొన్నారు



## కిట్స్ లో జావా ప్రోగ్రామింగ్ పై ముగిసిన శిక్షణ

*కోదాడ, మార్చి 26, ప్రభాతవార్త:*
స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో జావా ప్రోగ్రామింగ్ పై మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి గాంధీ బుధవారం తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో ట్రైనర్ రాకేష్ జావా ప్రోగ్రామింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారన్నారు. ఈ జావా ప్రోగ్రాం విద్యార్థుల ఉద్యోగ ఉపాధి అవకాశాలకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు, విభాగాధిపతురాలు డాక్టర్ స్రవంతి , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో ఇఫ్తార్ విందు



*నడిగూడెం, మార్చ్ 26, ప్రభాతవార్త:*
నడిగూడెం మండలం కేంద్రంలో రంజాన్ మాసం సందర్భంగా బుధవారం ఉత్తమ్ పద్మావతి యవసేన ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ్ పద్మావతి యవసేన వ్యవస్థాపకుడు తొగాటి వేలాద్రి హైమావతి దంపతులు మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు పవిత్ర మాసం అన్నారు. ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం పట్ల అదృష్టంగా బవవిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ఎండి ఆఫ్జల్, నజీరుద్దీన్, జానిమియా, ముజేబుర్ రెహ్మాన్, ఖాసీం, మస్తాన్, బెల్లకొండ సత్యనారాయణ, పలువురు మైనార్టీ నాయకులు

## ఇచ్చిన హామీలు అమలు చేయని ప్రభుత్వం

*నడిగూడెం, మార్చి 26, ప్రభాతవార్త:*
రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నాకు వెళ్తున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణము మధ్యలోనే నిలిచిపోయిందన్నారు. జీరో కరెంటు బిల్లులు కూడా అర్హులకు పూర్తిస్థాయిలో రావడం లేదన్నారు. రైతు భరోసా సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రభుత్వము విఫలమైందన్నారు. ఉపాధి కూలీలు పనుల వద్ద సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూలీలే పనులు చేసేందుకు కావలసిన మెటీరియల్ను తీసుకొని వెళ్తున్నారన్నారు. మంచినీటి సౌకర్యం కూడా కల్పించని పరిస్థితి నెలకొందన్నారు. పథకాల అమలు ప్రభుత్వంపై భారం పడడంతో అమలు చేయడంలో విఫలమైందన్నారు. పథకాలు అమలు చేసేంతవరకు సిపిఎం పోరు సాగిస్తుందన్నారు.

## ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, మార్చి 26, ప్రభాతవార్త:*
జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదువుతున్న షెడ్యూల్ కులాల విద్యార్థిని విద్యార్థులు 202425 విద్యా సంవత్సరానికి సంబంధించి పోస్ట్ మాట్రిక్ ఉపకార వేతనాల మంజూరుకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె. లత తెలిపారు. ఆన్లైన్లో ఈనెల 31 లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపాల్ కాలేజీ కి సంబంధించిన డిజిటల్ రిజిస్టర్ చేయనివారు తమ కాలేజీ లాగిన్ లో వెంటనే డిజిటల్ రిజిస్టర్ చేసుకుని ఉపకార వేతనాల దరఖాస్తులను పరిశీలించి జిల్లా అధికారులకు డిజిటల్ కి ద్వారా ఆన్లైన్ లో పంపాలన్నారు. ఈనెల 31 లోపు దరఖాస్తులు చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నవోదయ ప్రవేశాలలో సాయి గాయత్రి విద్యార్థినికి సీటు

*మునగాల మార్చి 26 ప్రభాతవార్త*



నవోదయ ప్రవేశాల్లో సాయి గాయత్రి విద్యాలయ విద్యార్థిని సీటు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ అర్వపల్లి. ఉషారాణి శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరిలో జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షలలో మునగాల లోని సాయి గాయత్రి విద్యాలయలో ఐదవ తరగతి చదువుతున్న తంగేళ్ళగూడెం గ్రామానికి చెందిన మొలుగూరి జెస్సికా ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి సీటును కైవసం చేసుకుంది అన్నారు . ఉపాధ్యాయ బృందం విద్యార్థిని ని అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలన్నారు. పాఠశాల కార్పొరేట్ స్థాయికి దీటుగా విద్యను అందిస్తూ అందరికీ అందుబాటులో విద్య అందించాలని సంకల్పంతో పాఠశాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాలరావు ప్రభాకర్ రెడ్డి తల్లిదండ్రులు మొలుగూరి. లక్ష్మణ్ భవాని తదితరులు పాల్గొన్నారు

## పది పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు



*మునగాల మార్చి 26 ప్రభాతవార్త*
పది పరీక్ష కేంద్రాన్ని మునగాల మండల అధికారులు తాసిల్దార్ ఆంజనేయులు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 299 మంది విద్యార్థులు రెండు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా సెంటర్ల వద్ద నిర్వాహకులు సక్రమంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు అన్నారు. వారి వెంట ఎంఈఓ పిడతల. వెంకటేశ్వర్లు ఎస్సై ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించాలి

*బీబీనగర్, మార్చి 26 ప్రభాతవార్త*

:సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఎల్ఆర్ఎస్ గడువును మార్చి 31 తో ముగించకుండా ఏప్రిల్ 30 వరకు పొడిగించి నామినల్ చార్జ్ వసూలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ హరికిషన్ రావుకు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మాట మార్చి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చుకోవడానికి ఎల్ఆర్ఎస్ పేరుమీద 75!! సామాన్య, మధ్యతరగతి ప్రజల నుండి వసూలు చేయడం అన్యాయమని అన్నారు. ఎన్నికలకు ముందు చెప్పిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. నామినల్ చార్జి పెట్టి



ఏప్రిల్ 30 వరకు గడువును పొడిగిస్తే త్వరితగతిన ఎల్ఆర్ఎస్ పూర్తి అవుతుందని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్, నాయకులు శ్రావణ్ కుమార్, ఎర్రోళ్ల కృష్ణ, గంటల అశోక్ కుమార్, పిట్టల సంతోష్, ప్రకాష్, పాశం బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధర్మభిక్షం ఆశయాలు సాధించాలి

*ఆత్మకూరు (ఎం) మార్చి 26 ప్రభాతవార్త:*

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ బొమ్మ గాని ధర్మభిక్షం ఆశయాలు సాధించాలని కల్లో గీత కార్మికుల మండల అధ్యక్షులు రంగ సత్యనారాయణ, గౌడ సంఘం మండల అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్ బుధవారం అన్నారు. మండల కేంద్రంలోని బొమ్మగాని ధర్మాభిక్షం 14వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన అంతం అంతంవదించాలనే ఆలోచనలతో లక్షలాది పేద ప్రజల హక్కులను స్వేచ్ఛను కాపాడాలని, చీకటి జీవితాల నుండి వారిని రక్షి ంచడానికి ఉద్యమించాలన్నారు. ఆలోచనలతో దోపిడీ, దౌర్జన్యాలను వెట్టిచాకిరిని, బానిస బతుకులను, ఎదిరించడానికి గుండె ధైర్యంతో ఉక్కుపిడిక్కులను బిగించి ఉద్యమాలను నడిపిన గొప్ప వ్యక్తి ధర్మబిక్షం అని అన్నారు. వెట్టి చాకిరి దొరలను, దౌర్జన్యాలకు పాల్పడే భూస్వాముల అరాచకాలు వేధింపులను నిర్మూలించాలంటే ప్రజల్లో చైతన్యం రావాలని ప్రజల పక్షాన పోరాటాలు చేసిన విప్లవ యోధుడు ధర్మ బిక్షం అని కొనియాడారు. తన జీవితాన్ని ఉద్యమాలకు, పోరాటాలకు, ప్రజా హక్కుల



సాధనకై గడిపిన ధర్మభిక్షం ఆశయ సాధన కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్, గౌడ కుల పెద్దలు మల్లం మణిదీప్ గౌడ్, పరకాల వెంకటయ్య గౌడ్, లోడి శంకర్ గౌడ్, మండల నాయకులు గుండెగాని ఐలయ్య గౌడ్, చెరుకు మల్లేష్ గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్, పరకాల నరసయ్య గౌడ్, పొనగాని జాంగిర్ గౌడ్, లోడి వెంకటయ్య గౌడ్, రంగ స్వామి గౌడ్, బత్తిని నరసింహా గౌడ్, బూడిద శేఖర్ గౌడ్, చెరుకు విష్ణు గౌడ్, మాద సత్తయ్య గౌడ్, సిగ శ్రీనివాస్ గౌడ్, గాజుల వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కు అందజేత



*అడ్డగూడూరు, మార్చి 26 ప్రభాతవార్త:*

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త గత కొన్నాళ్ల క్రితం ప్రమాదవశాత్తు మరణించగా బుధవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ బాధిత కుటుంబ సభ్యులకు శాలిగౌరారంలో బీమా చెక్కును అందజేశారు. లక్ష్మీ ్మదేవికాలువ చెందిన పర్రేపాటి వెంకటేష్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో సొంత పొలంలో మృతి చెందగా, పార్టీ ప్రమాద బీమా రూ. 2లక్షల విలువగల చెక్కును వెంకటేష్ తల్లికి అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, నాయకులు పొన్నాల వెంకటేశ్వర్లు, పూలపల్లి జనార్ధన్ రెడ్డి, పాశం విష్ణువర్ధన్ రావు, చిత్తలూరి నరేష్, బాలెంల అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక పునరావాస పథకం ఇంటర్వ్యూలు

*అడ్డగూడూరు, మార్చి 26 ప్రభాతవార్త:*

ఆర్థిక పునరావాస పథకం 202425 కింద దరఖాస్తు చేసుకున్న 69 మంది దివ్యాంగులకు ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 29న 11 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శంకరయ్య బుధవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తుదారులందరూ తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని కోరారు.


# ధర్మ బిక్షం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

*గుండాల ,మార్చి 26 ప్రభాతవార్త :*



మాజీ ఎంపీ ధర్మ బిక్షం ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పిలుపునిచ్చారు .బుధవారం ఆయన ధర్మ బిక్షం వర్ధంతి దినోత్సవం పురస్కరించుకొని గుండాల మండలం అనంతారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు .ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నేతలు ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ,ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు .గుండాల మండలానికి సాగు మీరు అందించాలంటే నవాబుపేట రిజర్వాయర్ ద్వారానే సాగునీరు అందించాలని, అసంపూర్తిగా వదిలేసిన కాలువలను పూర్తి చేయాలని ,షరతులు లేకుండా 2 లక్షల పైబడి ఉన్న రైతులకు రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు .అధికారుల తప్పిదాల వలన కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని ,రేషన్ కార్డులు అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలని ,ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని , పెన్షన్స్ అందించాలని ,ధరణి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు కే .హరిచంద్ర ,మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, శాఖ కార్యదర్శి ఎస్ స్వామి, బొంగు పుల్లయ్య ,గడ్డం చంద్రయ్య ,జోలం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి వార్త



# దాతృత్వం చాటుకున్న చీర ఐలయ్య

*బీబీనగర్, మార్చి 26 ప్రభాతవార్త:*



మతిస్థిమితం లేక ఆకలితో అలమటిస్తున్న ఓ వ్యక్తిని చూసి మనసు చెల్లించి తన సొంత ఖర్చులతో మతిస్థిమితం లేని వ్యక్తిని చౌటుప్పల్ లోని అమ్మానాన్న అనాథ ఆశ్రమాల్లో చేర్పించి తన దాతృత్వం చాటుకున్నారు. మండలంలోని కొండమడుగు మెట్టు వద్ద ఓ వ్యక్తి మతిస్థిమితం లేక తిరగడం చూసి ఇదే గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చీర ఐలయ్య వెంటనే అతడిని తీసుకొని వెళ్లి చౌటుప్పల్ అమ్మానాన్న ఆశ్రమంలో చేర్పించారు. మానవత్వం చాటుకున్న చీర ఐలయ్యను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కడెం సాయిలు, గాండ్ల రవి, చీర రమేష్, మంద నరసింహ్మా తదితరులు ఉన్నారు.

# సహకార సంఘాలతోనే రైతులకు మేలు

*అడ్డగూడూరు, మార్చి 26 ప్రభాతవార్త*



:సహకార సంఘాలతోనే రైతులకు మేలు జరుగుతోందని పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని ఆ సొసైటి ఆవరణంలో బుధవారం జరిగిన వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడారు. పంట రుణాలు పొందిన రైతులు ప్రతి ఆరు నెలలకు తప్పకుండా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. సంఘం పరిధిలోని రైతులందరికీ సకాలంలో ఎరువులు అందజేస్తున్నమన్నారు. తమ బ్యాంకులో 80శాతం రైతులకు రుణాలు మాఫీ అయిందన్నారు. ఎమ్మెల్యే సామేలు కృషితో 153 మంది రైతులకు కొత్త రుణాలు అందజేశామన్నారు. యాసంగిలో వడ్ల కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చంద్రయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, ఇటికాల చిరంజీవి, సహకార సంఘం డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సీఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*గుండాల మార్చి26 ప్రభాతవార్త :*

అనారోగ్యంతో బాధపడుతున్న జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గడ్డమిది పాండరీని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ బుధవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులపై బిక్షమయ్యగౌడ్ అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సింగిల్ విండో డైరెక్టర్ ,మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి లో ఉన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమమే జెండా ఎజెండా

### ....టియుడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలి

**చండూరు,26మార్చి,ప్రభాతవార్త:** జర్నలిస్టుల సంక్షేమమే జెండా ఎజెండా అని టియుడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు కె.విరహత్ అలీ అన్నారు.బుధవారం స్థానిక రాజశ్రీ బ్యాంకెట్ హాల్లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రజలకు మద్య వారధిలా పని చేసే జర్నలిస్టులు నిత్యం ఒత్తిడిని సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. వారికి ఆరోగ్య రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. విలేకరుల ఇండ్లస్థలాల విషయమై నివేదిక అందించినట్లు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం 70 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక సంఘం .టియుడబ్ల్యూ(ఐజెయు) అని,నాటినుండి నేటివరకు వారికి ఎన్నో సంక్షేమ ఫలాలను అందించేందుకు రాజీలేని పోరాటాలు చేసిన సంఘంగా నేడు ఉందన్నారు.నేడు జర్నలిస్టులకు ,వారి కుటుంబాలకు యాజ మాన్యాల నుండి రక్షణ లేకున్నా తమ సంఘం పోరాటాలద్వారా వారిని అన్నివిధాల ఆదుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపారు. సంఘం ఇచ్చే పిలుపులో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని,అన్నిరకాల కమిటీలు బాధ్యతాయుతంగా పని చేయాలని, అందుకు రాష్ట్ర సంఘం నుండి అన్నివేళలా అండదండలు ఉంటా



యన్నారు. జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ్నారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమల నాగయ్య,జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, దోటి శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి కేసాని శ్రీధర్రెడ్డి,జిల్లా ప్రెస్క్లబ్ అధ్యక్షులు ఎం.యాదగిరి,ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాస్రెడ్డి, నల్లగొండ ప్రెస్క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్రెడ్డి, వి.చంద్రశేఖర్రెడ్డి, వి.వెంకట్రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు ఎరుకల వంశి, రాపోలు ప్రభాకర్, సంగేపు మల్లిఖార్జున్,నల్ల స్వామి,ఆడెపు శంకర్,సంగేపు మల్లేష్, రవీంద్రచారి, ఆకుల రఘుమయ్య,ముత్యాలు,ముడపు శ్యామ్రెడ్డి, మహేశ్వరం సతీష్, వెంకన్న,నక్క శ్రీనివాస్,ఇడం గణేష్,జక్కల నాగరాజు, దోటి లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు

# మహిళలు ఆరోగ్యంపట్ల అప్రమత్తంగా ఉండాలి

### ...నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

### ....మండలంలో కలెక్టర్ త్రిపాఠి సుడిగాలి పర్యటన



**చింతపల్లి,26మార్చి,ప్రభాతవార్త:** ఆరోగ్య సమస్యలు రాకుండా మహిళలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టర్ నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎప్పటిలాగే ఓపి రిజిస్టర్,సిబ్బంది హాజరు రిజిస్టర్,ఇన్ పేషెంట్లు,మందులు ఇరత స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు.ఓపి పేషెంట్ల వివరాలను డా.శ్రీదేవిని అడిగి తెలుసుకున్నారు.గర్భిణీ స్త్రీలకు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలు,కాన్పుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు మంచి ఆహారం తీసుకోవాలని,అప్పుడే ఆర్యోగంగా ఉంటారన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వారితోపాటు వారి పిల్లలు బాగుంటారని తెలిపారు.అంతకకుముందు జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాన్ని



తనిఖీ చేసి పిల్లలతో ముఖాముఖి మాట్లాడారు.తరగతి గదిలోకి వెల్లి వారి విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు.పాఠశాల కిచెన్ గది బాగా లేకపోవడం,రూఫ్ సరిగా లేకపోవడంతో డిఈవోతో మాట్లాడి వెంటనే వాటిని బాగు చేయించాలని, నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం ఎంపిడివో కార్యాలయంలో మండలంలో తాగునీటి సరఫరా, తదితర అంశాలపై దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి,తహసీల్దార్,మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు,తదితరులతో మాట్లాడారు.తాగు నీటి విషయంపై ఏఈని అడిగి తెలుసుకున్నారు. హరిజనాపురంలో వాటర్ ట్యాంక్ పాతబడి పోయిందని,కుర్మపల్లి,కుర్మేడు గేట్ల వద్ద సమస్య ఉండగా, ఇదివరకే డిఎంఎఫ్టి ద్వారా జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేశారని,పనులు మొదలు పెడుతున్నామని ఏఈ వివరించారు.హరిజనాపురంలో కొత్త వాటర్ ట్యాంకు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.అంతేకాక అప్పటివరకు నీటి ఇబ్బందులు లేకుంగా కొత్త బోర్ వేసుకునేందుకు అనుమతులు ఇచ్చారు.వారి వెంట ఆర్డీవో రమణారెడ్డి,తహసీల్దార్ రమాకాంత్ శర్మ, ఎంపిడివో సుజాత, ఎంఈవో నీరుడు అంజయ్య,మిషన్ భగీరథ ఏఈ,తదితరులు ఉన్నారు.

## టియుడబ్ల్యూజె(ఐజెయు) అధ్యక్షుడిగా రాపోలు ప్రభాకర్





**చండూరు,26మార్చి,ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజె)నూతన అధ్యక్ష కార్యదర్శులుగా రాపోలు ప్రభాకర్,ముడుపు శ్యామ్రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం చండూరులోని రాజశ్రీ బ్యాంకెట్ హాల్లో అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని సంఘం అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి,ఉపాధ్యక్షుడు బొమ్మం బోయిన వెంకన్న సమక్షంలో ఎన్నిక చేశారు నూతన కమిటి గౌరవాధ్యక్షు డిగా మహేశ్వరం సతీష్, అధ్యక్షుడిగా చండూరు పట్టణానికి చెందిన రాపోలు ప్రభాకర్,ఉపాధ్యక్షులుగా సంగెపు మల్లేష్(చండూరు), ముద్దం శ్రీనివాస్(మర్రిగూడెం),జాజుల స్వామి(మునుగోడు), నక్క శ్రీనివాస్(నాంపల్లి) ప్రధాన కార్యదర్శిగా ముడుపు శ్యామ్రెడ్డి,సహాయ కార్యదర్శులుగా కర్నాటి వెంకటేశం, దొమ్మటి కృష్ణ,పల్లె యాదయ్య, ఈడెం గణేష్,కోశాధికారిగా సంగెపు మల్లిఖార్జున్, తదితరులను ఎంపిక చేశారు.ఈ సమావేశంలో ఆకుల రఘుమయ్య,ఎరుకల వంశీకృష్ణ, ముత్మాలు, వెంకన్న, ప్రభాకర్, మహేష్, నల్ల స్వామి, గంట శ్రీనివాసులు,మాదగోని ఆంజనేయులు, ఇంద్రసేనారెడ్డి, గాలెంక వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రంను తనిఖీ చేసిన కలెక్టర్

**కొండమల్లేపల్లి,26మార్చి,ప్రభాతవార్త:**



అధికారులు సమన్వయంతో పని చేసి పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు.బుధవారం కలెక్టర్ కొండ మల్లేపల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న పదవతరగతి పరీక్ష కేంద్రను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రం చుట్టుపక్కల 144 సెక్షన్ అమలు చేసి,అన్ని జీరాక్స్ కేంద్రాలను మూసివేయించాలని ఎస్ఐ రామ్మూర్తికి సూచించారు.పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు త్రాగునీరు.ఓఆర్ఎస్ ప్యాకెట్లు,ప్రథమ చికిత్స,తదితర ఏర్పాట్లు చేయాలని అన్నారు.పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్ ద్వారా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట దేవరకొండ ఏఎస్పీ మౌనిక,ఆర్డీవో రమణారెడ్డి,ఎంఈవో ఆర్.నాగేశ్వర్రావు, తదితరులు ఉన్నారు.




## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

**చండూరు,26మార్చి,ప్రభాతవార్త:**



చండూరు మండల,పట్టణంలోని 52 మంది లబ్దిదారులకు మంజూరు అయిన కళ్యాణలక్ష్మి చెక్కులను బుధవారం తహసీల్దార్ దశరథ నాయక్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో చండూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొరిమి ఓంకారం, మార్కెట్ వైస్ చైర్మన్ పోలు వెంకట్రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,ట్రస్మా జిల్లా అధ్యక్షులు డా.కోడి శ్రీనివాసులు, సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్, మాజీ సర్పంచు లు నల్లగంటి మల్లేశం,అబ్బనబోయిన లింగయ్య, బొమ్మర బోయిన సైదులు, భూతరాజు ఆంజనేయులు, పడసన బోయిన యాదయ్య, కారింగు రామ్మూర్తి,భూతరాజు దశరథ, కడారి లక్ష్మణ్, ఇరిగి రాజు,మైపాల్రెడ్డి, జూలూరు వెంకటేశం,ఇరిగి వెంకటేశం,కన్నెబోయిన నాగరాజు,సంగేపు శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## ధర్మభిక్షం ఆశయ సాధనకు కృషి చేయాలి

**మునుగోడు,26మార్చి,ప్రభాతవార్త:**



భూమికోసం,భుక్తికోసం వెట్టిచాకిరీ విముక్తికోసం ఆనాడు నిజాంలకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజలకు అండగా నిలిచిన ధర్మభిక్షం ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకలు, మాజీ ఎంపిపి పోలగోని సత్యం అన్నారు.బుధవారం మునుగోడు మండల కేంద్రంలో తెలంగాణ సాయుధపోరాట యోధులు, దివంగత మాజీ ఎంపి బొమ్మగాని ధర్మభిక్షం 14వ వర్ధంతిని మండల గౌడ సంఘం,సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా నూతన బస్టాండ్ వద్ద ఉన్న ధర్మభిక్షం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా,రెండు సార్లు ఎంపిగా పని చేసిన ధర్మభిక్షం చట్టసభల్లో పీడిత ప్రజల గొంతుకై వినిపించారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి జాజుల అంజయ్యగౌడ్,నకిరేకంటి యాదయ్యగౌడ్, మాదగోని రాజేష్గౌడ్,పోలగోని సైదులు,దేశిడి యాదయ్యగౌడ్,మారగోని అంజయ్య, జాజుల స్వామిగౌడ్, పంతంగి స్వామి,గజ్జెల బాలరాజు, బి.లాలు,దుబ్బ వెంకన్న,బండారు శంకర్,గోపగోని పాపయ్య,కట్కూరు లింగస్వామి,అంజి,తదితరులు పాల్గొన్నారు.

## చర్మవ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**చొప్పదండి ప్రభాతవార్త,**

చర్మవ్యాధుల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని జిల్లా అదనపు లెప్రసీ వైద్యాధికారి డాక్టర్ సుధ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ఆసుపత్రిలో ఆయన ఆకస్మిక సందర్శన చేసి రికార్డులను తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మెరుగైన సేవలు అందిస్తున్నందుకు వైద్య సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన సిహెచ్ఓ వెంకటస్వామి సూపర్వైజర్ జి శ్రీదేవి సూపర్వైజర్ జాకీర్ హుస్సేన్ డిపిఎంలో ప్రకాష్ పలువురు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## ఈ నెల 28వ తారీకు నాడు నల్గొండ కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయండి

### మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 26** ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఎన్నికల హామీలు అమలు చేయాలని ఈనెల 28 తారీకు నాడు నల్గొండ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు మండల వ్యాప్తంగా ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలి పాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అర్థ వారిగూడాని కి బీటీ రోడ్డు మరియు మోదుని గూడెం గ్రామానికి గోరింకలపల్లి నుండి బండమీదుగా బీటీ రోడ్డు మరియు ఓగోడు నుండి కొండారం గ్రామానికి పోవు లింకు రోడ్డు ను బిటి రోడ్డు గా మార్చాలి మండలంలో మండలాపురము నోముల ఓ గోడు నెల్లిబండ గ్రామాలలో ఎండిపోయిన వరి పొలాలకు ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారము ఇవ్వాలి నకిరేకల్ పట్టణంలో ఉపాధి హామీ పథకాన్ని వర్తింప చేయాలి పట్టణంలో ఇంటి పన్నును వన్ టైం సెటిల్మెంట్ 90!! సబ్సిడీ కల్పించాలి ఇందిరా గాంధీ సెంటర్లో రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి మరియు డివైడర్ పైన చెట్ల మొక్కలను ఏర్పాటు చేయాలి పట్టణాన్ని సుందరీ కారణంగా తీర్చిదిద్దాలి అదేవిధంగా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12000 రేషన్ కార్డులు పింఛన్లు ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి ఒంటపాక వెంకటేశ్వర్లు సాకుంట్ల నరసింహ ఒంటెపాక కృష్ణ ఏర్పుల రాజేశ్వర్ చొగోని నాగయ్య ఒంటెపాక జమదగ్ని తదితరులు పాల్గొన్నారు

## ధర్మభిక్షానికి ఘన నివాళి

*చిట్యాల రూరల్, మార్చి 26, ప్రభాతవార్త :*

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాసాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ వర్ధంతిని బుధవారం సీపీఐ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మభిక్షం చిత్రపటానికి గీతా పనివారల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బొడిగె సైదులు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ధర్మభిక్షం పేదల ప్రజల పక్షాన చేసిన పోరా టాలను, గీతా కార్మికుల సంక్షేమానికి చేసిన సేవలను ఆయన కొని యాడారు. ధర్మభిక్షంను ఆదర్శంగా తీసుకొని, ప్రతిఒక్కరు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం, సహాయకార్యదర్శి కేతరాజు అంజయ్య, గీత



పనివారల సంఘం గ్రామశాఖ కార్యదర్శి గోపగోని శేఖర్, నాయకులు బొడిగె బక్కశెట్టి, పానుగుళ్ళ శివ, సీమ అంజయ్య, గోపగోని వెంకటేశం, సీమ వెంకటేశం, బొడిగె లింగస్వామి, గోపి భరత్ చంద్ గ్రామస్తులు గోపగోని నర్సింహా, బండ లింగస్వామి, దోర్నాల రామచంద్రం, రత్నం నర్సింహా, రెడపాక చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

*చిట్యాల రూరల్, మార్చి 26, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని ఎలికట్టె, గుమ్మళ్ళబావి, వనిపాకల గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 20 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిసీ రోడ్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టి వేగవంతంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి ్మ, పంచాయతీరాజ్ ఏఈ సందీప్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ ్మ నరసింహ, నాయకులు జడల చిన్నమల్లయ్య, మైహిపాల్ రెడ్డి, కొండకింది వెంకటరెడ్డి, ఏర్పుల పరమేష్, గుత్త యాదిరెడ్డి, రాసమల్ల జానయ్య, జాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలు

*చిట్యాల, మార్చి 26, ప్రభాతవార్త*

పదవ తరగతి పరీక్షలు మండల కేంద్రంలో ప్రశాంతంగా కొనసాగు తున్నాయి. బుధవారం గణిత పరీక్ష నిర్వహించారు. చిట్యాల లోని మూడు సెంటర్లలో 433 మంది విద్యార్థులకు గాను 433 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ నరసింహ తెలిపారు.

## వైద్యుల సమయపాలన పాటించాలి

*చిట్యాల, మార్చి 26, ప్రభాతవార్త*



ప్రభుత్వ వైద్యులు సమయపాలన పాటించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు. డాక్టర్ సత్య నరేష్, సిహెచ్ఓ నరసయ్య, సూపర్వైజర్ వెంకటరమణమ్మ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా బోమ్మగాని ధర్మ బిక్షం 14వ వర్ధంతి

*చిట్యాల, మార్చి 26, ప్రభాతవార్త*



దున్నేవాడికే భూమి తోపాటు, గీసే వానికే చెట్టు నినాదమిచ్చి గీత కార్మికుల సంక్షేమానికి కృషిచేసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు బోమ్మగాని ధర్మ బిక్షం వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఐ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ధర్మ బిక్షం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, గీత పనివార్ల సంఘం సీనియర్ నాయకులు దేశగొని బాలరాజు, పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్, గుండా సత్తయ్య, కునూరు పాపయ్య, కునూరు శంకర్, కునూరు యాదయ్య, మునుకుంట్ల శ్రీను, నామనంది అంజయ్య, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

*డిండి, మార్చి 26, ప్రభాతవార్త*



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు డిండి ఎస్ఐ రాజు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి ఎస్సై అందించిన వివరాలు ప్రకారం బుధవారం ఉదయం డిండి పోలీసులు ప్రతాప్ నగర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని డ్రైవర్ పై కేసు నమోదు చేసుకొని ట్రాక్టర్లను, ట్రాలీని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడితే ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తే చట్టరీత్య చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.




## వంద పడకల ఆసుపత్రిని పనులను పరిశీలించిన గాజుల సుకన్య శ్రీనివాస్


*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 26*



నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశానుసారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా నిర్మాణం అవుతున్న వంద పడకల ఆసుపత్రి పనులను పరిశీలించి తొందరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ సూపర్వైజర్లతో మాట్లాడిన గాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలునకిరేకల్ శాసన సభ్యులు గౌరవ శ్రీ వేముల వీరేశం గారి ఆదేశానుసారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా నిర్మితమవుతున్న వంద పడకల ఆసుపత్రి పనులను పరిశీలించి త్వరత గతిన పనులను పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్ సూపర్వైజర్లతో మాట్లాడి గాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకరేకల్ మున్సిపల్ కౌన్సిలర్. ఈ కార్య క్రమంలో నకిరేకల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పూజర్ల షంబయ్య, నకిరేకల్ మున్సిపల్ ఛైర్మన్ చౌగొని రజిత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, కౌన్సిలర్లు రాచకొండ సునీల్ గౌడ్ లక్ష్మీ ్మనారాయణ గౌడ్ , బానోతు వెంకన్న కొండా వెంకన్న వీరు య సారపు వెంకన్న మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## బి .ఆర్ .ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు

### మన్నె క్రిశాంక్.దిలీప్ లపై కూడా పోలీసులకు ఫిర్యాదు చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 26** నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలో ఈ నెల 21న జరిగిన పదవ తరగతి తెలుగు ప్రశ్న పత్రం లీకేజీ వ్యవహారం తార స్థాయికి చేరుకుంది స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరులే ప్రశ్నాపత్రం లీక్ చేశారని సోషల్ మీడియాలో బి ఆర్ ఎస్ ప్రచారం చేస్తుంది. ఈ క్రమంలో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేశారని వారిపై మంగళవారం రాత్రి నకిరేకల్ మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ మరియు మాజీ సర్పంచ్ నకిరేకంటి నరేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉగ్గిడి శ్రీనివాస యాదవ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఈ కేసులో ఏ 1 గా కొణతం దిలీప్ కుమార్ ఎ2 గా సోషల్ మీడియా ఇంచార్జ్ మన్నే క్రీ శాంక్ ఏ 3 గా కే టీ ఆర్ ఉన్నారు ఈ మేరకు కేటీఆర్. క్రిశాంక్ .దిలీప్ పై 353/1సి.353/2 బి ఎన్ ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు

# ఎన్ని కేసులు పెట్టిన టిఆర్ఎస్ పార్టీ భయపడదు

అక్రమ కేసులు ఎదుర్కొంటూ ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తాం
కేటీఆర్ పై అక్రమ కేసులు సహించం.
వాళ్ళ తప్పు కప్పి పుచ్చుకునేందుకే ఎస్సి ఎస్టి కేసు.
ప్రభుత్వ వైఫల్యం ఎత్తి చూపితే కేసులు పెడతారా.?
పదవ తరగతి ప్రశ్నపత్రం లీకేజి నిందితులు వీరేషం అనుచరులు కాదా.!
నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నల్గొండ ప్రభాతవార్త మార్చి 26** నల్లగొండ లో మీడియాతో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నల్లగొండ బిఆరెఎస్ జిల్లా కార్యాలయం లో కేటీఆర్ పై అక్రమ కేసులపై నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రెస్ మీట్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ;నకిరేకల్ పదవ తరగతి లీకేజీ కేసులో స్థానిక ఎమ్మెల్యే వీరేశం అనుచరులే ఉన్నారు. దాని వెనక వీరేషం హస్తం ఉన్నదని మా అనుమానం. ఉగ్గిడి శ్రీనివాస్ ఎమ్మెల్యే డ్రైవర్ నే దీని వెనక అసలు సూత్రదారి. అతన్ని ఆ కేసు నుంచి ఎమ్మెల్యే బెదిరింపులతో పోలీసులు తప్పించారు. నిందితులు స్కూల్ యాజమాన్యలతో భారీ మొత్తంలో ప్యాకేజీ మాట్లాడుకుని డైలీ పేపర్ లీకేజీ చేసేందుకు కుట్రలు చేశారు. ఒక అమ్మాయిని బెదిరించి పేపర్ లీక్ చేయాలని ప్రయత్నం చేశారు. నకిరేకల్ లో దాడులు, దౌర్జన్యాలు, ఆక్రమణలు చేసే నైజం వీరేషం మనుషులకే ఉన్నది. పేపర్ లీకేజి వ్యవహారంలో కూడా ఇతరులకు ధైర్యం లేదు. ఏది చేయాలన్న.వీరేశనికి, వాళ్ళ మనుషులకే సాధ్యం. అలాంటిది మీ వాళ్ళు కాకుండా ఎవరూ. పే పర్ లీక్ కు సాహసం చేస్తా రూదీనిపై ఒక పేపర్ లో వచ్చిన క్లిపింగ్ నూ కేటీఆర్ షేర్ చేశారు. దీని ఆధారంగా కేటీఆర్ పై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేస్తారా. దీనితో పాటు అదే పోలీస్ స్టేషన్ లో మరో రెండు కేసులు పెడతారా... ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడతారాకేటీఆర్ నూ చూస్తే ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి వణుకు పుడుతుంది పోలీసులను బెదిరుస్తూ అక్రమ కేసులు పెట్టారు. ఎస్సి ఎస్టీ కేసు ఎలా పెడతారు. సీఎం మెప్పు కోసం ఎమ్మెల్యే ఇక్కడ అడ్డ గోలుగా వ్యవహరిస్తున్నారు. అజ్ఞాతం నుంచి వీరేశం బయటకు వచ్చిందే... టీఆరెఎస్ తో కదాటీఆరెస్ లో పని చేసి వెళ్లిన వేరేశం కు కేటీఆర్ నె విమర్శించే స్థాయి లేదు. ఇటీవల ఒక సందర్భంగా సీఎం కు స్వీట్ పెట్టబోతే నెట్టేసింది నిజం కాదా... సీఎం పై ఎందుకు ఎస్సి ఎస్టీ కేసు పెట్ట ఓ చెప్పాలి.ప్రతీ దానికి కేసులు పెట్టడం వీరేశం కు ఫ్యాషన్ గా ఫీల్ అవు తున్నాడు. కానీ ప్రజలు అన్ని గమనిస్తున్నారు. సమయం వచ్చినప్పుడు బుద్ధి చెప్పడం ఖాయం. పోలీస్ అధికారులు కూడా అక్రమ కేసులపై ఆలోచించాలి. చట్టాన్ని కాపాడేలా చూడాలి. కాంగ్రెస్ నేతల దాడులను, దౌర్జన్యలను తిప్పి కొట్టె రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఎన్ని కేసులు పెట్టినా బిఆరెస్ పార్టీ భయపడబోదు. అక్రమ కేసులు ఎదుర్కొంటూ ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాము. రాచ కొండ వెంకన్న గౌడ్ రాచకొండ శ్రవణ్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బీసీల రిజర్వేషన్లకు బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయా లి
బీసీ సంక్షేమ సంఘం జాతీయ
ఉపాధ్యక్షులు మిరియాల యాదిగిరి



**నల్గొండ ప్రభాతవార్త మార్చి 26** ఈరోజు నల్గొండ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దుదుకు లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో గాంధీ నగర్లోని యాదవ భవన్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమా వేశానికి ముఖ్య అతిథులుగా వచ్చిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, మరియు బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర నాయకులు, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు ఓయూ జేఏసీ చైర్మన్ ఎనుగంటి రాజు నేత మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇస్తామన్న 42!! రిజర్వేషన్లకు వెంటనే చట్టబద్ధత కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మీద నెట్టివేయాలని చూస్తే సరైన పద్ధతి కాదని చట్టం చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు వెంటనే రిజర్వేషన్లు పెంచే బిల్లుకు జీవో తీసి గవర్నర్ కు పంపాలని తెలిపారు. గవర్నర్ సంతకం తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి పంచాయతీ ఎన్నికలకు బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలిపారు. అలా కాకుండా కేవలం రాజకీయాల కోసం, బీసీలను మళ్ళీ మోసం చేయాలని కుటిల ప్రయత్నాలను మానుకోవాలని తెలిపారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే బడ్జెట్లో బీసీలకు 20వేల కోట్ల రూపాయలు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు వెంటనే బీసీ బందు ప్రకటించి నిరుద్యోగ బిసి యువతకు 25 లక్షల రూపాయల రుణ సహాయం సబ్సిడీ కింద మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 50 సంవత్సరాల బీసీల పోరాట యోధుడు ఆర్ కృష్ణయ్య గారి మీద కొంతమంది పగటి వేషాగాళ్ల ఆయన వద్ద రాజకీయ ఓనమాలు నేర్చుకొని ఆయననే విమర్శించే పద్ధతి మార్చుకోవాలని హెచ్చ రించారు. ఆర్ కృష్ణయ్య గత అనేక సంవత్సరాల పోరాట ఫలితంగా బీసీల కోసం రెండు వేలకు పైచిలుక జీవోలు సాధించారని, 1500 గురుకుల పాఠశాలలు తీసుకువచ్చారని, 6000 సంక్షేమ హాస్టల్ మంజూరు చేపించారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు తీసుకు వచ్చారని, తద్వారా 30 నుంచి 40 లక్షల మంది విద్యార్థులు నేడు ఉచితంగా విద్యను అభ్యసిస్తు న్నారు తెలిపారు. ఆర్ కృష్ణయ్య పోరాటాల ఫలితంగా ఎంతో మంది బీసీలు ఐఏఎస్ ఐపీఎస్ ఐఎఫ్ఎస్ ఉన్నతమైన ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. విద్యార్థు లకు ఫీజు రియంబ ర్స్మెంట్ లు, స్కాలర్షిప్లు, మెస్ బకాయిలు విడుదల చేయాలని నిరంతరం కొట్లాడుతూ... ఎన్నో విజయాలు సాధించి వ్యక్తి ఆర్ కృష్ణయ్య అని నాయకులు తెలిపారు. అలాంటి వ్యక్తి మీద విమర్శలు చేసే ముందు ఒకటికి పది సార్లు ఆలోచించాలి లేకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే తమ మంత్రి వర్గంలో బీసీలకు సమచిత ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసే కార్పొరేషన్లలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం చైర్మన్ పోస్టులు ఇవ్వాలని, అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్లో బీసీల జనాభా దామాషా ప్రకారం 11వేల కోట్ల బడ్జెట్ను 50వేల కోట్ల రూపాయ లకు పెంచి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బిజెపి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం పార్లమెంట్లో ప్రవేశం పెట్టింది దానిని రాష్ట్రాలకే అమలు చేస్తే పూర్తి అధికారాన్ని ఇచ్చింది బీహార్ కేరళ తమిళనాడు ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయడం లేదు. కానీ రేవంత్ రెడ్డి సర్కారు అత్యుత్సాహంతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10!! అమలు చేస్తున్నది. ఉన్నత వర్గాలలో ఎంతమంది పేదలు ఉన్నారు వారి జనాభా ఎంత అని ఎన్నోసార్లు లెక్కలు తీయాలని బీసీ సంఘాలు అడిగిన ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్న కుమార్, బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గద్దె నాగరాజు నేత, యాదవ విద్యా వంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బెల్లి నాగరాజు యాదవ్, యాదవ హక్కుల రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు చెల్ల కోటేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి సట్టు యాదగిరి, జిల్లా కార్యదర్శి సూర ముత్యాలు, దేవులపల్లి నరసింహా హరిబాబు ,లింగయ్య యాదవ్, జలుకంటి జానయ్య, అంబటి శివ, నామాని ఆనంద్, ఎనుగంటి మధు, మోదాల రాంబాబు యాదవ్, మోదాల శ్రీనివాస్ యాదవ్, తాళ్ల భద్రయ్య, జానపాటి శంకర్, గుండెబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు ఎస్ఐ రామ్మూర్తి కౌన్సిలింగ్

**కొండమల్లేపల్లి,26మార్చి,ప్రభాతవార్త:** డ్రైవింగ్ లైసెన్స్లు లేకుండా మోటార్ సైకిళ్లను నడుపుతున్న మైనర్లను స్థానిక ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి బుధవారం కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో గుర్తించి వారికి,వారి తల్లిదండ్రులకు పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించి, కేసులు నమోదు చేశామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తల్లిదండ్రులు తమపిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని అన్నారు.18 సంవత్సరాలు నిండకుండా ,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరైనా వాహనాలు నడిపితే అలాంటివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.



నల్లగొండ వార్త

## ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి విపీఓ సేవలు వినియోగించుకోవాలి..

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 26** జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు, ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి విపీఓ సేవలు వినియోగించు కోవాలని జిల్లా ఎస్పీ అన్నారు.నల్లగొండ రూరల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి సందర్శించి మాట్లాడుతూ విలేజ్ పోలీసింగ్ వ్యవస్థ ద్వారా ప్రజలు మెరుగైన సేవలు వినియోగించు కోవచ్చని అన్నారు.ప్రజలకు మరియు పోలీసులకు మధ్య స్నత్స బంధాలు ఏర్పాటు ద్వారా నేర నియంత్రణసాధ్యం అవుతుందని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.గ్రామాల్లో కి కొత్తగా వచ్చే అనుమాను మనితుల యొక్క సమాచారం ఎప్పటికప్పుడు గ్రామ ప్రజలు విలేజ్ పోలీస్ అధికారికి అందించడం ద్వారా గ్రామాల్లో జరిగే నేరాలు నిరోధించడానికి ఉపయోగపడతాయని అన్నారు. గ్రామంలో ఏ యొక్క సమస్య ఉన్న విపిఒ కి తెలియజేస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్యలు సత్వరమే తీర్చడానికి కృషి చేయడం జరుగుతుందనీ అన్నారు. గ్రామాల్లో సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా గాని మీసేజ్ ల ద్వారా గాని మీ యొక్క సమాచారం అడిగితే ఎట్టి పరిస్థితులలో ఎవరికి సమాచారం అందించకూడదని అన్నారు. అలాగే యువత మాదక ద్రవ్యాలకి అలవాటు పడకుండా ఉండాలని అన్నారు. ఎవరైనా గ్రామంలో గాంజా ఇతర మాదకద్రవ్యాలు క్రయ విక్రయాలు చేస్తే వెంటనే సమాచారం అందించాలని మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచ బడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి 2 టౌన్ సిఐ రాఘవరావు,రూరల్ ఎస్ఐ సైదా బాబు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ అధ్వర్యంలో పోలీస్ ముస్లిం సిబ్బందికి ఇఫ్తార్ విందు

జిల్లా పోలీస్ శాఖ తరుపున ముస్లిం సోదరులకు,
సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు
జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్


**నల్గొండ ప్రభాతవార్త మార్చి 26** రంజాన్ మాసం పురస్కరించుకొని జిల్లా యస్.పి ఆద్వరయంలో పోలీస్ శాఖలో పని చేస్తున్న ముస్లిం సిబ్బందికి పోలీస్ ఆడిటోరియం నందు ఇఫ్తార్ విందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఎఎస్ జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ పాల్గొనీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరుపున ముస్లిం సోదరీ, సోదరులకి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముస్లిం పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తూ ఎంతో భక్తశ్రద్ధలతో నెల రోజుల పాటు ఉపవాసాలు చేస్తూన్నారని,రంజాన్ పండుగ సందర్భంగా ఈ సంవ్స రమంతా వారి వారి కుటుంబ సభ్యులతో సుఖ సంతోషములతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆడిషనల్ ఎస్పీ రమేష్,డీయస్పి లు శివరాం రెడ్డి, రాజశేఖర్ రాజు, లక్ష్మి నారాయణ శ్రీనివాసులు,సిఐ లు,ఆర్.ఐలు యస్.ఐలు మరియు పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, ముస్లిం,హిందూ మత పెద్దలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన గ్రంథాలయ భవనం ప్రారంభం ఎప్పుడో..?

- టౌన్‌హాల్‌లో తాత్కాలికంగా నడుస్తున్న గ్రంథాలయం
- ఇబ్బంది పడుతున్న పాఠకులు
- పట్టించుకోని గ్రంథాలయ అధికారులు





*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 26 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పాత తాలుకా కేంద్రంలో స్వాతంత్ర్యంకు ముందే నిరి ్మంచబడిన పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న నెహ్రూ గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చే ేరిందని గత సంవత్సరం 2019లో పాత భవనాన్ని కూల్చివేసి 2023లో ఫిబ్రవరి నెలలో నూతన భవన నిర్మాణం కోసం పనులు ప్రారంభమయ్యాయి. అయితే నూతన భవన నిర్మాణంలో భాగంగా కూల్చిన ప్రదేశంలోనే అన్ని హంగులతో నూతన భవనం నిర్మించడానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.82 లక్షలు మంజూరు అయ్యాయి. అయితే భవనం కూల్చివేయడం వల్ల తాత్కాలికంగా నూతన గ్రంథాలయ భవన నిర్మాణం పూర్తయ్యేంత వరకు పాఠకులకు, పోటీ పరీక్షల కోసం చదువుకోవడానికి అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా వారికోసం పట్టణంలో టౌన్‌హాల్ (ప్రజాభవన్)లో మొదటి అంతస్థులో గ్రంథాలయాన్ని తాత్కాలికంగా మార్చడం జరిగింది. అయితే ఈ భవన నిర్మాణం 2024 డిసెంబర్‌లో పూర్తయి 3 నెలలు గడిచినా నూతన గ్రంథాలయ భవనం ప్రారంభానికి నోచుకోకపోవడం తో పోటీ పరీక్షలకు చదివే విద్యార్థులు, రోజువారీ పాఠకులు అరకొర వసతులతో ఉన్న ప్రజాభవన్‌లో గ్రంథాలయంలో పుస్తకాలను, పత్రికలను చదువుకునేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం 100నుంచి 200 మంది పాఠకులు వచ్చే ఈ గ్రంథాలయంలో ఎన్నో పోటీ పరీక్షల పుస్తకాలతోపాటు అనేకమంది గొప్ప గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు, వివిధ భాషలకు సంబంధించిన సాహిత్య, విజా ్ఞనానికి సంబంధించిన పుస్తకాలు ఉండగా అవి ఇక్కడ ఉండటం వల్ల పూర్తిగా దెబ్బ తినే పరిస్థితి ఉంది. ప్రభుత్వపరంగా ప్రస్తుతం గ్రంథాలయాలకు కొత్త పుస్తకాలు రాకపోగా ప్రస్తుతం ఇందులో ఉన ్న పుస్తకాలకు, వివిధ పత్రికలు, మ్యాగజైన్‌లకు రక్షణ లేకుండా పోయిందని గ్రంథాలయ అధికారులు పేర్కొంటున్నారు. భవన నిర్మాణం పూర్తి చేసినా తనకు చేసిన పనులకు సంబంధించి ఇంకా 50శాతం నిధులు రాలేదని కాంట్రాక్టర్ పేర్కొంటుండగా ప్రభుత్వం నిర్దేశించిన బిడ్ ద్వారా విడుదలైన నిధులు ప్రభుత్వపరంగా కొంత చెల్లించామని సంబంధిత అధికారులు తెలుపుతు న్నారు. అయితే భవన నిర్మాణం పూర్తయినా పూర్తి స్థాయిలో పాఠకులకు గ్రంథాలయాన్ని వెంటనే అందుబాటులోకి తెస్తే ప్రభుత్వం ఇస్తున్న నోటిఫికేషన్లకు అనుగు ణంగా ఉద్యోగాల పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న వందలాది మంది విద్యార్థులకు నిత్యం గ్రంథాలయానికి వచ్చి పత్రికలు, గ్రంథాలు చదివే స్థానికులకు ఇబ్బం దులు తొలుగుతాయని, అందుకే గ్రంథాలయాన్ని పూర్తి స్థాయిలో ఇప్పటికైనా వెంటనే అందుబాటులోకి తేవాలని వారు కోరుతున్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

## సమస్యలపై ఎమ్మార్వోకు వినతి

*కొండమల్లేపల్లి,26మార్చి,ప్రభాతవార్త:*

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని,ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు.గ్రామాలలో అనేక సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నాయని,వారిని



పట్టించుకునే పరిస్థితుల్లో ప్రభుత్వాలు లేవని ఆవేధన వ్యక్తం చేశారు.ఎన్నికలముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు.అధికారంలోకి వచ్చి సంవత్సరన్నరకాలం గడిచినా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. అర్హులైన వారందరికీ పెన్షన్లు,రేషన్,కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని,అదేవిదంగా రైతులకు ఇస్తామన్న రైతు భరోసా వెంటనే ఇవ్వాలని, కార్మికులకు జాబ్ కార్డు,ఆత్మీయ భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఈ నెల 28న కలెక్టర్ కార్యాలయంముందు జరిగే ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ధర్నా అనంతరం తహసీల్దార్‌కు సమస్యలతో కూడిన వినతి ప్రతాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్,మాజీ మండలకార్యదర్శి రామావత్ లక్ష్మణ్ నాయక్,శ్రీనివాస్, కృష్ణయ్య, సత్యనారాయణచారి,యాదగిరి,వెంకటేశం,నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## 209వ రోజు అన్నదానం



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 26*

నార్కట్‌పల్లిలో నిరుపేదలకు నిస్సహాయులకు ఒక్క పూటైనా కడుసునిండా అన్నం పెట్టాలన్న ఆశయంతో మనం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజు దాతల సహకారంతో నిర్విరామంగా గత 209 రోజులనుండి కొనసాగిస్తున్నారు. గ్రామానికి చెందిన మహ్మద్ జావిద్ అలి పుట్టిన రోజు సదర్భంగా ఆయన తమ్ముడు మహ్మద్ వజిద్ మనం సంస్థ సహకారంతో నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు 100 మందికి అన్నదానం చేశారు.ప్రతిరోజు అన్నదానం అనేది ఆకలి తీర్చటం ఇందులో అన్ని కులాల వారు అన్ని మతాల వారు పాల్గొని వారి ముఖ్య మైన రోజులు,వేడుకలు నిరుపేదల మధ్య జరుపుకోవడంతో అదర్శంగా నిలుస్తారు అని నాగరాజు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి దాతలు మరింతగా సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యానాల సతీష్ రెడ్డి,ఐతరాజు రాజేష్,ఎండి.ఆసిఫ్ పాల్గొన్నారు.

## క్రీడలు మనసును ఆహ్లాదపరుస్తాయి



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 26*

క్రీడలు మనసును ఆహ్లాదపరుస్తాయి అదే విధంగా శారీరిక ఆరోగ్యాన్ని కూడా పెంపొదిస్తాయని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు.మంగళవారం రాత్రి శ్రీనిధి హోటల్‌లో మారగోని శివకృష్ణ,పాశం సత్తి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ కు ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోరివి శంకర్ ,రాష్ట్ర దళిత మోర్చా కార్యవర్గ సభ్యుడు లింగాల వీరయ్య, పజ్జూరు వెంకటరెడ్డి,ఓబీసీ మోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్ మునుకుంట్ల గణేష్ ,నడింపల్లి శ్రవణ్ కుమార్, మెడబోయిన శ్రీనివాస్,కన్నబోయిన నరసింహ,వడ్డేగోని రామలింగం,పాలకూర రమేష్,కొత్త మహేష్,రూపాని సతీష్,పానుగుండ్ల శివ,లింగాల నవీన్,నల్గొండ నాగరాజు,రావుల తిరుమలేష్,బొల్లెద్దు రామలింగం,మంద యాదగిరి,పసునూరి సంపత్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగణపతిస్వామివారికి అర్చనలు, అభిషేకములు



*మేళ్లచెరువు మార్చి 26 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయగణపతి ఆలయంలో బుధవారం సందర్భంగా శ్రీగణపతిస్వామివారికి అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,స్వర్ణ యాజివెంకట నారాయణ, వామదేవశివాచా ర్య, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నర్సరీలను, హరితహారం మొక్కలను శ్రద్ధగా పెంచాలి



*మేళ్లచెరువు మార్చి 26 ప్రభాతవార్త*


మండలంలోని మంగలికుంటతండాలో బుధవారం నర్సరీని, హరితహారం మొక్కలను, పల్లె ప్రకృతి వనములను, మంచినీటి పథకాలను ఎంపిడివో ఖాజా అజ్గర్‌అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్న ందున నర్సరీలకు, హరితహారం మొక ్కలకు, పల్లె ప్రకృతి వనములకు శ్రద్ధగా, సరి పడా నీరు పోయాలని, గ్రామంలోగల మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంక్‌లను వారానికి ఒకసారి పరిశుభ్రపరచాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎంపివో మహ్మద్ అబ్దు ల్ ఫరీద్,కార్యదర్శి బాణోతు సునితతోపాటు గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరేడుచర్ల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా స్వామి



*నేరేడుచర్ల,మార్చి26,ప్రభాతవార్త :*

నేరేడుచర్ల ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా టిఎన్ స్వామి(వార్త) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.బుధవారం జరిగిన ఎన్నికలలో పూర్తి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవఅధ్యక్షులు గా అలక సైదిరెడ్డి(సాక్షి),ప్రధానకార్యదర్శి గా బుడిగె శంకర్(వెలుగు),కోశాధికారిగా సట్టు శ్రీనివాస్(నవతెలంగాణ),ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఈగా శ్రీనివాసరావు(ఆంధ్రప్రభ),ఉపాధ్యక్షులుగా చామకూరి వీరయ్య(మనం), వనపర్తి శ్రీనివాస్ (ముద్ర),గుంజ రవీందర్(శనార్థితెలంగాణ),సహాయ కార్యద ర్శులు గా యారవ సురేష్(సూర్యాపేటటైమ్స్),దేవులపల్లి శంకరాచారి (నిజం), తునికిపాటి బాలకృష్ణ (ఆదాబ్‌హైదరాబాద్), ముఖ్యసలహాదారులు గా దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి (ఆంధ్రజ్యోతి),మానుకొండ రామిరెడ్డి(నమస్తేతెలంగాణ),పర్వతం పరమేష్(విశాలాంధ్ర),రావుల రాజు(దిశ),కార్యవర్గసభ్యులు గా కొణతం అనిల్‌రెడ్డి(ప్రజాదర్బార్),కంభం సీతారాంరెడ్డి(మెట్రో),రావిరాల యుగంధర్ (జనం సాక్షి),పారుపల్లి సుధీర్(మన తెలంగాణ), ఒగ్గు సతీష్(అక్షరం) లు ఎన్నికయ్యారు.





నూతనఅధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ నేరేడుచర్ల పట్టణంలో ప్రెస్‌క్లబ్ నూతనభవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం నుండి అందించే పథకాలను విలేకరులకు అందే విధంగా కృషి చేస్తానని చెప్పారు. ఎన్నికైన ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యులకు వివిధ రాజకీయపార్టీల నాయకులు, అధికారులు, స్వచ్ఛంద సేవాసంస్థలు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నేరుగా విత్తే వరి సాగు పద్ధతులపై అవగాహన

త్రిపురారం: ప్రభాతవార్త:



నేల ఆరోగ్య పరిరక్షణతో పాటు, నేరుగా వి త్తే వరి సాగు యాజమాన్య పద్ధతులవల్ల కలిగే ప్రయోజనాలు తదితర అంశాలపై బుధవారం కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు అవగాహన కల్పించారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం కంప సాగర్ లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ ఎస్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ వరి సాగులో ఎరువుల సమతుల్యత నేలలో సేంద్రియ కర్షక ఆవశ్యకతను గుర్తించాలన్నారు. స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ లింగయ్య స్థానికంగా లభించే కృత్రిమ ఎరువుల వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పార్వతి చౌహన్, శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రశేఖర్, మద్రాస్ ఫెర్టిలైజర్స్ రీజనల్ మేనేజర్ జెల్ కోటి ఎక్రం, యంగ్ ప్రొఫెషనల్ సుష్మ, కార్తీక్, పరిసర గ్రామాల ప్రాంత రైతులు తదితరులున్నారు.

## రేపు కూరగాయల సంత బహిరంగ వేలం

త్రిపురారం. ప్రభాతవార్త:



త్రిపురారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే కూరగాయల మార్కెట్( సంత) బహిరంగ వేలం ఈనెల 28 నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి కోడి రెక్క రాజేందర్ తెలిపారు. బుధవారం స్థానికంగా ఆయన ఈ మేర కు ఒక ప్రకటన విడుదల చేస్తూ 2025 2026 ఆర్థిక సంవత్సరానికి గాను మార్కెట్ సంత రుసుము వసూలు చేయుటకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలందరూ పంచాయతీ నిర్దేశించిన నిబంధనల మేరకు ఈ వేలంలో పాల్గొనవచ్చని, పాల్గొనేవారు, వారి కుటుంబ సభ్యులు గ్రామపంచాయతీకి ఎలాంటి బకాయిలు ఉండరాదని, పాల్గొనేవారు ముందుగా పదివేల ధరావత్తు చేయాలన్నారు. వేలం ద్వారా తై బజారు పొందిన వారు మొత్తం డబ్బులు అదే రోజు చెల్లించాలని వారికి మాత్రమే సంతలో రుసుము వసూలు చేసే అనుమతి ఇవ్వబడుతుందన్నారు. కౌలు నిర్వహణపై బాండ్ పేపర్ పై ఒప్పందం చేసుకుని నిర్ధారించిన రుసుమును మాత్రమే వసూలు చేయాలన్నారు. అదనపు సమాచారం కొరకు9848045099ను సంప్రదించాలన్నారు.




## పలువురి కుటుంబాలకు పిన్నపురెడ్డి మధురెడ్డి పరామర్శ, ఆర్థిక సహాయం

కట్టంగూర్, మార్చి 26, ప్రభాతవార్త



కట్టంగూర్ మండలంలోని కలిమేర గ్రామానికి చెందిన పాదూరి శంకర్ రెడ్డి, కత్తుల రవిలు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృత దేహాలకు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్నపురెడ్డి మధురెడ్డి బుధవారం పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నివాళులు అర్పించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల శంకర్, వేముల సత్యనారాయణ, చింతల బాలు, కత్తుల హన్మంతు, కత్తుల అయ్యన్న, కట్ట బాలు తదితరులు ఉన్నారు.

# సమస్యలపై తహసీల్దార్ కు వినతిపత్రం అందచేత

.మాడుగులపల్లి, మార్చి 26ప్రభాత వార్త

సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం నాడు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో, తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు,అనంతరం వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పాల్గొని సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ప్రజా పోరుబాట చేపట్టిందని, మండలం ఏర్పడి పది సంవత్సరాలు కావొస్తున్న నేటికి ఎమ్మార్వో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం,పోలీస్ స్టేషన్,ఉపాధి హామీ కార్యాలయం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,సంఘబంధం కార్యాలయాలకు సొంత భవనాల ఏర్పాటు,పంట నష్టపోయిన రైతులను గుర్తించి వారికి ఎకరానికి 30 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.వరి ధాన్యానికి 2800 లకు తగ్గకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.అన్ని గ్రామాల్లో వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నా కుడా సమస్యలు



పరిష్కారం కావడం లేదని, మాట్లాడారు, కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి, ,సీపీఎం నాయకులు ,బొమ్మకంటి అంజయ్య, ఊరుగొండ శ్రీను, అయితగాని విష్ణు,బొంగరాల వెంకటయ్య, తంగెళ్ళ నాగమణి,కేసాని లక్ష్మయ్య ,దేవి రెడ్డి మల్లారెడ్డి నాయకులు రవి,ఎలిజాల రమేష్,బొంగర్ల యల్లయ్య,పండుగ నాగయ్య,భూపతి రెడ్డి,చింతచర్ల శ్రీను,వెంకన్న,రాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన పగడాల సైదులు

తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త మర్చి 26:



మండల ప్రధాన కేంద్రము ఎస్సీ కాలనీకి చెందిన ఇరిగి శ్రీను తండ్రి వెంకటేశ్వర్లు అనారోగ్యం కారణంగా మరణించారు. మృతుదుది చాలా నిరుపేద కుటుంబం మృతునికి ముగ్గురు ఆడపిల్లలు ఇట్టి విషయం ని ప్రజా సేవకుడు"పగడాల సైదులు దృష్టికి తీసుకుపోగా ఆయన వెంటనే స్పందించి మృతుని కుటుంబంను పరామర్శించి మృతుని భార్య ఇరిగి పీరమ్మకు ఆయన చేతుల మీదుగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు .ఆయన పేద ప్రజల , కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ ఆర్థిక సహాయం చేస్తూ చేస్తుందటంతో కలనివాసులు అబినందించారు కార్యక్రమంలో ఆయన వెంట ఇరిగి శ్రీను , ఇరిగి సైదయ్య, ఇరిగి నాగయ్య , అనుముల అంజయ్య, ఇరిగి వెంకటయ్య ,దండేం .శ్రీను, వంగూరి పురుషోత్తం, పెదమా అంజయ్య, లింగాల గురువయ్య, లింగాల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## బదిలీ వేటు

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు.మెంచు చక్రయ గౌడ్ మర్డర్ కేసులో నిరక్ష్యంగా వ్యవహరించిన సూర్యాపేట డిఎస్పి రవికుమార్ తుంగతుర్తి సర్కిల్ సిఐ డి శ్రీను నాయక్ పై బదిలీ వేటు వేశారు. బుధవారం సూర్యాపేట డిఎస్పి రవి నీ డిజిపి ఆఫీస్ కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తుంగతుర్తి సర్కిల్ సిఐ శ్రీను నాయక్ ను సూర్యాపేట జిల్లా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే నూతనకల్ ఎస్సై మహేంద్ర నాథ్ కు మెమో జారీ చేశారు మెంచు చక్రయ గౌడ్ కుటుంబ సభ్యుల మధ్య గొడవలు ఉన్నాయని చక్రయ్య గౌడ్ హత్యకు ముందుగా కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చిన పోలీసులు జాగు చేయడంతో బదిలీ వేటు వేశారు. సూర్యాపేట ఇన్చార్జి డిఎస్పీగా కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కట్టంగూర్, మార్చి 26, ప్రభాతవార్త



కరువుతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నల్లగాటి ప్రసన్నరాజు డిమాండ్ చేశారు. మండలంలోని మునుకుంట్ల గ్రామంలో ఎండిపోయిన వరి పొలాలను బుధవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువుతో వందలాది ఎకరాల వరి పొలాలు ఎండిపోవడంతో రైతులు ఆర్తనాదాలు పెడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మూసి నది నీటితో చెరువులు, కుంటలను నింపితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నీటిని సముద్రం పాలు చేసిందన్నారు. వ్యవసాయ రంగానికి సాగునీరుతోపాటు 24 గంటల కరెంట్ ఇచ్చి రైతులను రాజులు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడంతో రాష్ట్రంలో తీవ్రకరువు ఏర్పడిందన్నారు. ఎండిపోయిన పొలాలను వ్యవసాయ అధికారులు తక్షణమే పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి పరిహారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ నూక సైదులుయాదవ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ఊట్కూరు ఏడుకొండలు, మాజీ సర్పంచ్ ముప్పిడి యాదయ్య, నాయకులు చిట్యాల రాజిరెడ్డి, గుండాల మల్లేష్ గౌడ్, మేకల రమేశ్, ఊట్కూరి భిక్షం, చిట్టిమల్ల నర్సింహ, నిమ్మనుకోటి శివ, పాదూరి శిశుపాల్ రెడ్డి, తండు సోములు, లింగయ్య, శంకరయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలను ఆదుకోవడంలో మరింత ముందు ఉంటా

పెద్దవూర మార్చి 26 ప్రభాత వార్త



పేదలను ఆదుకోవడంలో మరింత ముందు ఉంటానని ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిజెపి నాగార్జున సాగర్ నియోజకవర్గ ఇన్చార్జి కంకణాల నివేదిత రెడ్డి అన్నారు. బుధవారం నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గల పెద్దవూర మండలం , గర్నెకుంట గ్రామపంచాయతీకి చెందిన కాటేపల్లి కొండయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగిం దని తెలుసుకున్న ఎన్ ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ భారతీయ జనతా పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి కంకణాల నివేదిత రెడ్డి నియోజకవర్గ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్న మననివేదిత అక్క అంత్యక్రియలు అనంతరం వచ్చిన బంధువులకు కులస్తులకు 150 మందికి భోజనాలు పంపించారు. మునుపెన్నడూ లేని విధంగా అడగాలే కాని లేదనకుండా ప్రతి ఒక్క నిరుపేదకు వెన్నుదన్నుగా నిలుస్తున్న మన నాగార్జునసాగర్ నియోజకవర్గ ఆపద్బాంధవుడు శ్రీమతి కంకణాల నివేదిత రెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఉన్న అన్ని మండల పరిధిలో ఉన్న గ్రామాలలో భోజనాలు పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు శంకర్ యాదవ్ కొండల్ సతీష్ , బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ఘాతానికి గురై యువకుడు మృతి

.నూతనకల్.. మార్చి 26 ప్రభాత వార్త.



విద్యుత్ ఘాతానికి గురై యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కారింగుల లక్ష్మణ్ (25) తండ్రి యాకసాయిలు గత కొన్ని రోజుల నుండి విద్యుత్ శాఖలో విద్యుత్ బిల్లుల ఆపరేటర్ గా (ప్రైవేట్ వర్కర్ )గా పనిచేయుచున్నాడు.కాగా బుధవారం సాయంత్రం గ్రామంలోని ఒక బజారులో మెయిన్ లైన్ వైరు తెగడంతో ఆ గ్రామ విద్యుత్తు లైన్మెన్ లక్ష్మణ్ కు విషయాన్ని చెప్పి ఆ విద్యుత్తు లైన్ ను రిపేరు చేయమని సమాచారం అందివ్వడంతో అతను స్తంభం పైకి ఎక్కి రిపేరు చేస్తుండగా దానిపైన ఉన్న 11 కెవి వైరు తగలడంతో విద్యుత్ ఘాతానికి గురై ఒక్కసారిగా కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి.చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే లక్ష్మణ్ మృతి చెందినట్లు వైద్యులు చెప్పినట్లు వారు తెలిపారు.

# రంజాన్ కి తోఫాలు అందజేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదే

### సర్వమత సమానత్వమే బిఆర్ఎస్ లక్ష్యం

## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి



*నేరేడుచర్ల మార్చ్ 26 :ప్రభాతవార్త*

—దేశంలో పప్రధమంగా రంజాన్ పండుగకి ముస్లింలకి తోఫాలు అందజేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి దక్కిందని మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు, బుధవారం పట్టణంలోని జాన్ పహాడ్ రోడ్ లోని మసీదులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పార్టీ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డిలతో కలిసి మాట్లాడుతూ. సర్వ మతాలు సమానత్వంగా ఉండాలన్నదే బి ఆర్ఎస్ పార్టీ లక్ష్య మ్నన్నారు. తెలంగాణలో గంగ జమున తహజీబ్ లా ఒకరి పండుగలను ఒకరు గౌరవించే విధానం రావాలని అది ప్రభుత్వంతోనే మొదలు కావాలని భావించారన్నారు. అందులో భాగంగానే దసరాకు బతుకమ్మ చీరలు, క్రిస్మస్ కు క్రిస్టియన్ సోదరులకు తోఫాలు, ప్రేమవిందు,, ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులతో పాటు తోఫాలను అందజేశామన్నారు. జిల్లాలో మసీదుల, ఈద్గాల అభివృద్ధికి గత ప్రభుత్వం అత్యధిక నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు, నేరేడుచర్లలో మైనార్టీల సంక్షేమానికి గత ప్రభుత్వం 30 లక్షల రూపాయలు మంజూరు చేసిందన్నారు, ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఇబ్రహీం, ఖాదర్ ,షోయబ్, హుస్సేన్ ,ఖాజా, జానీ, బషీర్, బిఆర్ఎస్ పార్టీ మండలం అధ్యక్షుడు అరి బండి సురేష్ బాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ లు చెన్నబోయిన సైదులు, లకమల జ్యోతి, పట్టణ బి ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద్ద సైదులు,మాజీ సింగిల్ విండో చైర్మన్ అనంత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పల్లె వంగు నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు,మాజీ జెడ్ పి టి సి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ, బి ఆర్ఎస్ నాయకులు ఇనపాల పిచ్చిరెడ్డి ,వంగ శీను, రాపోలు నవీన్, సుదర్శన్, శీను నాయక్ ,జిలకర రామస్వామి తదితరులు పాల్గొన్నారు

## హుజూర్ నగర్ వార్త

## ధర్మ బిక్షానికి ఘన నివాళి



*నేరేడుచర్ల మార్చి 26 ప్రభాతవార్త*

మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మం బిక్షం 14 వర్ధంతిని బుధవారం ఇక్కడ ఘనంగా నిర్వహించారు, ప్రధాన కూడలి వద్ద ధర్మ్మక్షం చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాకు బొమ్మగాని ధర్మ బిక్షం పేరు పెట్టాలని కోరారు, నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రభాగాన నిలవడమే కాకుండా ఆ తరువాత సూర్యాపేట కేంద్రంగా బడుగు బలహీన వర్గాల వారి పిల్లల కోసం అలాగే అగ్రవర్ణాల్లో ఉన్న నిరుపేదల పిల్లల కోసం హాస్టల్ ఏర్పాటు చేసి తన దగ్గర చిల్లి గవ్వలేకపోయినా విరాళాల రూపంలో నిధులు సేకరించి హాస్టలు నిర్వహించిన ఘన చరిత్ర ధర్మం బిక్షం ది అని పేర్కొన్నారు, గీత పనివారాల హక్కుల కోసం,ఈనాడు గీత కార్మికులు అనుభవిస్తున్న ప్రమాద బీమా సౌకర్యం ఆయన పోరాటం వలన సాధించబడ్డదని గీత కార్మికుల పెన్షన్లు కల్లు నుంచి నీరా తయారు చేయాలని వృత్తిని పరిశ్రమగా గుర్తించాలని ఆయన చేసిన సేవలు నేడు గీత కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కొదమగుండ్ల నగేష్ రాపోలు నవీన్ , చిలకల రాజు శ్రీను కొప్పు లక్ష్మీ మ్నారా యణ, చామకూరి వీరయ్య ముత్యాల భాస్కర్ బెల్లంకొండ గోవిందు కొమ్రరాజు వెంకట్ దోరేపల్లి వెంకటేశ్వర్లు బత్తిని శ్రీనివాస్ మొగరాల ఉదయ్, యరమాద శేఖర్, బొల్లేపల్లి శ్రీనివాస్ ఆకుల జగతయ్య తదితరులు పాల్గొన్నారు

## చెరువు పూడిక తీసి, కాలువ మత్తడిల మరమ్మత్తులు చేయాలి



*నార్కట్‌పల్లి ప్రబాతవార్త మార్చి 26*

రైతులకు సరైన అవగాహన లేకపోవడం వల్లనే గ్రామంలో బోర్లు పోయక నీళ్ళు లేక పొలాలు ఎండిపోతున్నాయని,రెండు నెలల ముందు చెరువు నీరు ఊరి మత్తడి వరకు నింపి ఉంటే కొంచెం అయినా బోర్లు పొసేవి,ముందు ముందు రైతులు ఇలాంటి కష్ట కాలం నుండి బైట పడాలి అంటే చెరువు పూడిక తీయడంతో పాటు చెరువు కాలువ మరియు మత్తడికి మరమ్మత్తులు చేపించాలని ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన రైతులకు స్థానిక నాయకులు అన్నారు. మండలంలోని ఏపీ లింగోటంకు సంబందించిన చాలా మంది రైతుల పంట పొలాలు ఎండిపోయాయి.బోరు బావులలో నీరు లేక,భూ గర్భ జలాలు తగ్గిపోవడం వల్ల ఎండిపోయాయి.ఊరి చెరువు నిండా నీరు వున్నాగాని రైతులకు ఉపయోగం లేకపోయింది.సరైన అవగాహనా లేకపోవడం వల్ల ఇలాంటి కష్ట సమయంలో చెరువు నీరు ఉపగించుకోలేకపోయామని అన్నారు.ఈ విషయం గురించి మండల అధికారితో స్థానిక నాయకులు గడ్డం పశుపతి,చెరుకు పెద్దులు,తండ సైదులు,మత్తడిని మరియు చెరువు కాలువను పరిశీలించి మరమ్మత్తు పనులు తక్షణమే ప్రారంభించేలా అధికారులను కోరడం జరిగింది.

## కుతుబ్ షాపురంలో సిసి రోడ్ల ప్రారంభం



*గరిడేపల్లి, మార్చి 26 ,ప్రభాతవార్త :*

గరిడేపల్లి మండలం కుతుబ్ షాపురం గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంజన్ రెడ్డి బుధవారం సిసి రోడ్లను ప్రారంభించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందిస్తూ, దశల వారిగా మండల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. సిసి రోడ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఎన్ ఆర్. ఈ. జి ఎస్ నిధుల ద్వారా మంజూరయ్యాయి. గ్రామ ప్రజలు కొత్త రోడ్ల నిర్మాణంతో సంతృప్తి వ్యక్తం చేస్తూ, అభివృద్ధికి సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ కటికం రమేష్, ఆకుల కృష్ణయ్య, బెల్లంకొండ శేఖర్, గడ్డం అరవింద్. సలిగంటి వాసు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్సీ తనిఖీ చేసి... వైద్య సేవలపై ఆరా తీసి



*చిట్యాల రూరల్, మార్చి 26, ప్రభాతవార్త :*

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను నల్లగొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డులు, ఓపీ రిజిస్టర్, వైద్య సిబ్బంది హాజరు రిజిస్టరును, డ్రగ్ స్టోర్ రూం, మందుల నిల్వల రిజిస్టర్, ప్రసూతి గదిని ఆయన పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో మాట్లాడి సిబ్బంది పనితీరు ఎలా ఉందని ఆరా తీసారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలపై, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీల సంఖ్యను పెంచాలని, పిల్లలకు సకాలంలో టీకాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నర్సింహ్మా, సీహెచ్వో కల్యాణచక్రవర్తి, హెల్త్ సూపర్వైజర్లు శ్యామల, లక్ష్మీ మ్మ, ఫార్మసీ సూపర్వైజర్ వీరారెడ్డి, స్టాప్ నర్స్ ప్రసన్న కుమారీ, ఫార్మాసిస్ట్ హేమ, వరలక్ష్మీ మ్మ, త్రివేణి, ఎంఎల్ హెచ్పీ డాక్టర్ లక్ష్మీ మ్మ, ల్యాబ్ టెక్నీషియన్ పద్మావతి, ఎల్డీసీ మహేందర్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఇసుకరవాణా చేస్తున్న టిప్పర్ పట్టివేత

*హుజూర్‌నగర్ రూరల్,మార్చి26,ప్రభాతవార్త:*




అనుమతులు లేకుండా ఇసుకరవాణా చేస్తున్న టిప్పర్ పట్టుకున్నట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.ఎస్ఐ కథనం ప్రకారం బుధవారం తెల్లవారుజామున వేపలనింగారం గ్రామశివారులో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు అనుమాదస్పదంగా వస్తున్న టిప్పర్ ను ఆపితనిఖీ చేశారు.టిప్పర్ లో ఇసుక ఉండటంతో పెట్రోలింగ్ సిబ్బంది టిప్పర్‌డ్రైవర్ ను ప్రశ్నించారు.ఏపీ లోని జగ్గయ్యపేట నుండి అనుమతులు లేకుండా ఇసుక రవాణాచేస్తున్నట్లు డ్రైవర్ గుజ్జు మోహన్‌రావు పోలీసులకు వివరించాడు.దీంతో టిప్పర్ ను పోలీసుస్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.

## మహిళా అధ్యక్షురాలిని కలిసిన నాయకులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 26*

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేఖా బోయలపల్లిని నార్కెట్‌పల్లి వివేరా హోటల్ లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు కత్తుల కోటి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి గోపాల్ తదితరులు.పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## దేశానికి ప్రజలుగా రక్షణగా నిలబడింది కమ్యూనిస్టులే



*హుజూర్ నగర్ టౌన్, మార్చి 26, ప్రభాతవార్త :*

దేశ స్వాతంత్రం నకు ముందు స్వాతంత్రం తరువాత ఇప్పుడు పేద ప్రజలకు దేశానికి రక్షణగా నిలిచినది కమ్యూనిస్టు లేనని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఇక్కడ గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. నిరంకుశ పాలనపై, పేద ప్రజల సమస్యల పై ధర్మభిక్షం రాజీ పడని పోరాటం చేశారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ఎనలేని సేవలందించా రన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గీత కార్మికుల కోసం, ట్రేడ్ యూనియ న్ ల ద్వారా కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో దొంతగాని సత్యనారాయ ణ, యల్లావుల రమేష్, జడ వెంకన్న, మామిడి వెంకయ్య, చక్రాల వెంకన్న, బత్తిని నాగరాజు, కుక్కడపు లింగ య్య, బత్తిని ప్రసాద్,మంగయ్య, నలమాద వెంకటేశ్వర్లు, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నేరేడుచర్ల మార్చ్ 26 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం ముకుందాపురం 33/11కెవి సబ్ స్టేషన్ లో నూతన బ్రేకర్ మరమ్మత్తులపనులు చేపట్టనున్నందున అన్ని ఫీడర్లలో ఈనెల 27న గురువారం మధ్యాహ్నం మధ్యాహ్నం 300గంటల నుండి సాయంత్రం 600గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నందున వినియోగదారుల సహకరించాలని నేరేడుచర్ల ట్రాన్స్ కో ఏ ఈ పందిరి శ్రీనివాస్ బుధవారం సాయంత్రం తెలిపారు,

## శిరీష ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న డిఎంఅండ్ హెచ్ఒ



*యాదగిరిగుట్ట మార్చి 26 ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట పిహెచ్‌సి మల్లాపూర్ గ్రామంలోని తివిది శిరీష ఇంటికి వెళ్లి, ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం వల్ల కలిగే ప్రయోజనాలను గురించి వివరించి చెబుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేసుకునేలా వివరించి చెప్పారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోహర్ డిఎంహెచ్ఒ వైద్య అధికారులు సిబ్బంది ఆశా వర్కర్లు ఉన్నారు..

## శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి హుండీ లెక్కింపు



*యాదగిరిగుట్ట మార్చి 26 ప్రభాతవార్త:*

పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామి వారి ఆలయంలో బుధవారం స్వామివారి హుండీ లెక్కించిన ఆలయ అధికారులు.కొండ క్రింద గల సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో అత్యంత భద్రత మధ్య స్వామి వారి ఉండి లెక్కింపు కొనసాగింది.ఆలయ



ఈవో భాస్కరరావు తెలిపిన వివరాల ప్రకారం స్వామి వారి ఆదాయంనాలుగు కోట్ల నాలబై మూడు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల తొంభై ఐదు రూపాయలు వచ్చినట్టుగా తెలిపారు.స్వామివారి హుండీలో భక్తులు వేసిన బంగారం !! వెండి విరాళం: మిశ్రమ బంగారం రెండు వందల తొంబై ఆరు గ్రాములు రాగా.మిశ్రమ వెండి: పదమూడు కిలోలు వచ్చినట్టుగా తెలిపారు. విదేశీ కరెన్సీ విరాళం:అమెరికా 1582 డాలర్లు. ఆస్ట్రేలియా 585 డాలర్లు.ఇంగ్లాండ్ 10 పౌండ్స్.యూఏఈ 115 దిరమ్స్.నేపాల్ 80 రుపిస్. సౌదీ అరేబియన్ 100 రియల్.సింగపూర్ 10 డాలర్స్ .కతర్ 250 రియల్.ఒమన్ 803 బైస .కెనడా 260 డాలర్స్. మలేసియా 17 రింగ్గిట్స్ . కువైట్ 1/2 దినర్.న్యూజీలాండ్ 50 డాలర్స్. యూరో 20 యూరస్ . భూటాన్ 160 .ఇండోనేషియా 100000. నైజీరియా 100 .శ్రీలంకా 150.థాయిలాండ్ 40.క్రోనర్ 120.మారిషస్ 100. పోలండ్ 10 పౌండ్స్. నిప్పన్ 1000. రూపాయ ఆదాయం వచ్చినట్టుగా ఆలయ ఈవో భాస్కరరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు

## ధర్మబిక్షం ఆశయ సాధనలో భాగస్వామ్యులు కావాలి

*రాజాపేట, మార్చి 26 ప్రభాతవార్త*

బేగంపేట గ్రామంలో గౌడ సంఘ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ, సిపిఐ నేత బొమ్మగాని ధర్మం బిక్షం 14వ, వర్ధంతి సందర్భంగా గీతా పని వారి సంఘం అధ్యక్షులు బావుపేట వెంకటయ్య ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. బొమ్మగాని ధర్మం బిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. తెలంగాణ రైతాంగానికి గీత కార్మికులకు ఎనలేని సేవలందించా రని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చిగుర్ల లింగం మాట్లాడారు. ఉపాధ్యక్షులు జల్ల బిక్షపతి, డైరెక్టర్ జిల్లా బాల్నగర్, జల్ల వెంకటయ్య, బొమ్మగాని బాల నర్సు పాల్గొన్నారు. ధర్మం బిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించారు.

## మున్సిపాలిటీ పరిధిలో రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

*యాదగిరిగుట్ట మార్చి 26 ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో గురువారం సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ఎంవీఎస్ నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ లో పవర్ ట్రాన్స్ఫార్మర్స్ ను ఏర్పాటు చేస్తున్నందున కొత్త గుండ్లపల్లి, పాతగుండ్లపల్లి, బీసీ కాలనీ, నల్ల పోచమ్మవాడకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## బస్వాపూర్ డ్యాం ముంపు బాధితులను ఆదుకోవాలి



*తుర్కపల్లి, మార్చ్ 26 ప్రభాతవార్త*

బస్వాపూర్ డ్యాం ముంపు బాధితులకు నష్టపరిహారం అందజేయాలని చొక్లా తండా మాజీ సర్పంచ్ భూక్య సరిత రామోజీ నాయక్ అన్నారు. బుధవారం ఢిల్లీ జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్వాపూర్ డ్యామ్ లో ముంపుకు గురవుతున్న చోక్లా తండా, పీరియా తండా బాధితులకు ఆర్ అండ్ బి, భూములు కోల్పోయిన తండాలకు నష్టపరిహారంతో పాటు పునరావాసం కోసం వసతులు కల్పించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ మోర్చా అజ్మీర కిషన్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ సపవత్ సునీత నరేష్ నాయక్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్యా నరేష్, పాల్గొన్నారు

## గర్భిణీ స్త్రీ ఇంటిని సందర్శించిన జిల్లా కలెక్టర్

*తుర్కపల్లి, మార్చ్ 26 ప్రభాతవార్త*

మండలంలోని రామోజీ నాయక్ తండాలోని గర్భని శ్రీ అఖిల ఇంటిని



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మకు భరోసా కార్యక్రమంలో భాగంగా తండాను సందర్శించినట్టు తెలిపారు. అఖిల ఆరోగ్యం ఎలా ఉంది అంటూ ఆరా తీశారు. సమయానికి భోజనం చేస్తున్నావా అంటూ ఆప్యాయంగా పలకరించారు .సమయానికి మందులు వేసుకోవాలని సూచించారు. ఈ సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నీవు మంచి ఆహారం తీసుకుంటే పుట్టే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సమయంలో ఇలాంటి టెన్షన్ లేకుండా ఉండాలని సూచించారు. న్యూట్రిషన్ కుట్టును అపర్ణకు అందజేశారు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు ఆరోగ్యదాయకమని లాభదాయకమని అన్నారు. పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రికి పత్రికి తీసుకుపోవడం దగ్గర నుండి కాన్పు చేయడం కాకుండా తల్లి బిడ్డలను సరిపడే మందులు బిడ్డకు వ్యాక్సిన్ ఇవ్వడం మే కాకుండా తల్లి బిడ్డను 102 వాహనం ద్వారా ఇంటి దగ్గర దింపే సదుపాయం ఉందని అధికారులకు తెలిపారు. ఏమో గ్లోబెన్ను పెంచే ఆహారం తీసుకోవాలని ఆకుకూరలు పప్పుతో కూడిన ఆకుకూరలు వారానికి రెండు సార్లు తీసుకోవాలని అన్నారు. గ్లాస్ పాలు కొంచెం కొబ్బరి ముక్క తీసుకొని పల్లీలు బెల్లంతో కలిసి ఖర్జూర డ్రైఫ్రూట్స్ తీసుకోవాలని తెలిపారు. అతి తక్కువగా ఉండే తప్పనిసరిగా అయితే ఐరన్ క్యాప్సిల్స్ లేదా ఇంజక్షన్ రూపంలో డాక్టర్లు పర్యవేక్షణలో సూచన మేరకు తీసుకోవాలని తెలిపారు. దీనితో ఇమ్యూనిటీ పెరిగి మానసిక శరీర ఎదుగుదల ఉంటుందని కాన్పు తర్వాత గంటలోపు ఇవ్వాల్సిన ముర్రుపాలు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు ప్రతి నెలలో ఒకరోజు జిల్లా వ్యాప్తంగా అమ్మకు భరోసా జరుగుతుందని అన్నారు. ప్రభుత్వాసుపత్రి ప్రసవాలు జరిగే విధంగా చూడాలని తద్వారా డబ్బు ఖర్చు కాకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించడమే కాకుండా తల్లి బిడ్డల సంరక్షణ పదిలంగా ఉంటుందని అన్నారు. సాధారణ కానుపులు జరిగేలా చూడాలని అన్నారు గృహ చేయాల్సిన అంగన్వాడీ టీచర్లు ఆశాలు గర్భిణీ స్త్రీల ఇండ్లను సందర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎం ఎస్ ఓ మనోహర్ ,తహసిల్దార్ దేశనాయక్, పిఎస్సి డాక్టర్ డాక్టర్ రుచిరా రెడ్డి ,పల్లె పహ్ డాక్టర్ రాహుల్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు

## యాదగిరి గుట్ట వార్త



## రాజపేట తహసిల్దార్ గా అనిత బాధ్యతల స్వీకరణ

*రాజపేట, మార్చి 26 ప్రభాతవా ర్త*



రాజపేట మండల తహసిల్దార్ గా సీసీఎల్ నుండి బదిలీపై వచ్చిన అనిత బుధవారం బాధ్యతల స్వీకరించారు. గత నెల 15వ, తేదీన విధులు నిర్వర్తిస్తున్న దామోదర్ నకిలీ ఏసీబీ వారు బెదిరించగా వారికి 2,80,000 రూపాయలు ఆన్లైన్లో దామోదర్ కుమారుని ద్వారా పంపి బంగపడి, ఆరోపణలు ఎదుర్కోగా 18వ, తేదీ సీసీఎల్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో ఫిబ్రవరి 19వ, తేదీ నుండి రాజపేట తహసిల్దార్ ఫుల్ అడిషనల్ చార్జిగా నాయబ్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి వ్యవహరిస్తున్నారు. సీసీఎల్ నుండి బదిలీపై వచ్చిన అనిత బుధవారం రాజపేట తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు.

## ఘనంగా బొమ్మగాని ధర్మభిక్షం 14వ వర్ధంతి ు



*మోటకొండూర్ మార్చి 26 ప్రభాతవార్త*

బొమ్మగాని ధర్మ బిక్షం 14వ వర్ధంతి వేడుకలను ఇక్కడఘనంగా నిర్వహించారు గీతా పనివార సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ సిపిఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం ధర్మాభిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు సత్యనారాయణ మాట్లాడుతూ ధర్మ భిక్షం తెలంగాణ సాయుధ పోరాటంలో అనేక పోరాటాలు చేసి దున్నేవానికి భూమి నినాదంతో పేద ప్రజలకు భూస్వాముల దగ్గర నుండి వేలాది ఎకరాల భూమిని పంచిన నాయకుడు , కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకునిగా ఎదిగి నకిరేకల్ ఎమ్మెల్యేగా రెండుసార్లు, నల్లగొండ పార్లమెంటు సభ్యునిగా గెలుపొందాడని అన్నారు ప్రజల మనిషి బొమ్మగాని ధర్మం బిక్షం అని కొనియాడారూ ఈ కార్యక్రమంలో గీతా పనివార సంఘం నాయకులు గాజుల వెంకటేశం, బోలగాని లక్ష్మీ ్మనారాయణ, తాళ్లపల్లి వెంకటయ్య ,పోతుల సత్యనారాయణ, దూడల కొమరయ్య, సీసా ఇస్తారి, సీసా రాములు, పాల్గొన్నారు

## పి హెచ్ సి లో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు



*మోటకొండూర్ మర్చి 26 ప్రభాతవార్త*

క్తంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంక ట్రాంరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేశారు వాటర్ ఫిల్టర్ ను ఎస్ ఐ నాగుల ఉపేందర్ తో కలిసి బుధవారం ప్రారంభించారు..ఈ సందర్భంగా చంద్రకళ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మంచినీటి సౌకర్యం కల్పించాలనే సంకల్పంతో వాటర్ ఫిల్టర్ బహుకరణ చేసినట్లు తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా వైద్యాదికారి డాక్టర్ విజయ్ మాట్లాడుతూ కంది పౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యులు, రోగుల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ బహుకరణ చేసిన చంద్రకళ వెంకట్ రాంరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సిబ్బంది వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోజేస్,పోలీసు సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన

తిరుమలగిరి మార్చి 26 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం లోని అనంతారం మోడల్ స్కూల్ లో సైబర్ నేరాలపైన, ఆన్ లైన్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై నికోలస్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి కె నరసింహ ఐపిఎస్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై, ఆన్ లైన్ బెట్టింగ్స్,గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని, బ్యాంక్ ఖాతా ఏ టి ఎం కార్డ్ వివరాలు,ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని కోరారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు.మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని తెలిపారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని,వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో అనంతారం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్,హెడ్ కానిస్టేబుల్ వెంకన్న గౌడ్, కానిస్టేబుల్ హరిబాబు,సైదులు, పోలీస్ కళాబృందం ఇన్చార్జ్ యల్లయ్య, గోపయ్య,ఈశ్వర చారి, కృష్ణ నాగార్జున, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ చక్రయ్య దశదినకర్మకు హాజరైన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



.నూతనకల్.. మార్చి 26 ప్రభాత వార్త.

.ఇటీవల హత్యకు గురైన మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెంచు చక్రయ్య గౌడ్ దశదినకర్మకు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరయ్యారు.ఈ సందర్భంగా చక్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చక్రయ్య గౌడ్ మృతి కాంగ్రెస్ పార్టీకి, మిర్యాల గ్రామానికి తీరని లోటని అన్నారు.అనంతరం మండల పరిధిలోని తాళ్ల సింగారం మాజీ ఎంపీటీసీ తండు శ్రీనివాస్ తండ్రి తండు సూరయ్య దశదిన కర్మ కు హాజరై 5000 రూపాయలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న, యాస జనతా రెడ్డి,నాయకులు కనకటి పల్లవెంకన్న గుణగంటి వెంకన్న,ఇరుగు కిరణ్ కుమార్,అనంతుల శ్రీను,కనకటి నగేష్,రామచంద్ర రావు,బండపల్లి సాగర్,భూరెడ్డి సంజీవరెడ్డి,జటంగి గణేష్ యాదవ్, తాడూరి లింగయ్య పల్స లింగయ్య వల్లమల్ల జయకర్ మూడు మోహన్ నాయక్, పాండవుల లింగయ్య, విద్యాసాగర్,నకిరేకంటి మధు, శ్రీకాంత్,సురేందర్ దేవరకొండ సాయి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారథి టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్

తిరుమలగిరి మార్చి 26 ప్రభాతవార్త.



మండలంలోని తొండ గ్రామంలో వేసవికాలంలో ప్రజలు నీటిని పొదుపు చేసుకోవాలని కోరుతూ సాంస్కృతిక సారథి కళాకారులూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ ఎండ తీవ్రతకు భూగర్భ జలాలు అడుగంటి పోకుండ నీటి నిలువలు, చెక్ డ్యాములు,ఊరకుంటల సామర్థం పెంచాలని నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. యువత మదకద్రవ్యాలు వాడకం ఆరోగ్యానికి హానికరం అని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు. మాగి శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. నెమ్మాది స్రవంతి. పోతరాజు శిరీష. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాంబశివుడు 14వ వర్ధంతి

తిరుమలగిరి ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో సాంబశివుడు, రాములన్న అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారి పరమేష్ ఆధ్వర్యంలో సాంబశివుడు 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం సాంబశివుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్యాంక్ బండ్ పై సాంబశివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొత్తగట్టు మల్లయ్య,ఎమ్మార్పిస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు కందుకూరు సోమన్న,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంబాబు,కడెం మల్లయ్య,మార్కెట్ డైరెక్టర్ గాదరబోయిన ఉప్పలయ్య,పయ్యంలా వెంకన్న, కందుకూరు ప్రవీణ్,కందుకూరు శ్రీను,వేల్పుల కిరణ్, నాగారం మండలం కన్నెబోయిన నాగరాజు యాదవ్,సోమయ్య,యాదగిరి, కొండయ్య,కిరణ్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

.తుంగతుర్తి మార్చి 26 ప్రభాతవార్త

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లింల కోసం తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు.. ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డిఅన్నారు. బుధవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని మజీద్ ఏ నూర్ లో రాష్ట్రప్రభుత్వ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవి రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ప్రతి మైనారిటీ స్కూళ్లకు రెసిడెన్షియల్ భవనాల కోసం ప్రభుత్వం ఇప్పటికే నిధులు విడుదల చేసిందన్నారు. అన్ని రంగాల్లో ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మైనార్టీలకు సముచిత స్థానం, గౌరవం కల్పించిందనిఅన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ముస్లింలు కాంగ్రెస్ పార్టీతో కలిసి నడుస్తున్నారని తెలిపారు.రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానందం. డిప్యూటీ తాసిల్దార్ కంట్ల మయ్య. ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న. మండల పార్టీ అధ్యక్షుడు దొంగారి గోవర్ధన్ కాంగ్రెస్ నాయకులు పెదపోయిన అజయ్ కుమార్. గంగరాజు. రాంబాబు. కొండరాజు. ప్రవీణ్ రెడ్డి. అశోక్ నాగరాజు సిపిఎం మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్. ఉప్పుల శ్రీను. టైగర్ వెంకన్న. నరేష్. మజీద్ ఏ నూర్ అధ్యక్షులు ఉస్మాన్ మత గురువు మూలాల అబ్దుల్ ఆహాద్ మైనారిటీ నాయకులు అన్వర్ . అమీర్. మీరా సాబ్. భాష. అల్లి సాబ్. ఎండి జాన్. ఎస్కే లాలు. మైనారిటీ మైనారిటీ సెల్ అధ్యక్షులు అఫ్జల్. మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్. కరీం బాబా . జానీ. సిద్దిక్. ఉమర్. ఫయాజ్. ఎస్ కే నజీర్. ఎస్.కె ఫరూక్. జానీ. మన్సూర్ సయ్యద్. తదితరులు పాల్గొన్నార






## ఎండిపోయిన పంట పొలాలకు నష్టపరిహారంగా ఎకరానికి 30 వేలు ఇవ్వాలి

.నూతనకల్.. మార్చి 26 ప్రభాతవార్త



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, ఎస్సారెస్పీ కాలువలకు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని, ఎస్సారెస్పీ కాలువలపై లస్కర్లను నియమించాలని, ఎస్సారెస్పీ కాలువలలో మొలిచిన చెక్కన తొలగించి, సిమెంట్ లైనింగ్ చేయాలని, ఎండిపోయిన పంట పొలాలను సమగ్రంగా రెవిన్యూ శాఖ అధికారులు పరిశీలన చేసి తగిన రిపోర్టును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, వరి పంట ప్రధానంగా నీళ్లు లేక ఎండిపోయే దశలో ఉన్నాయని తక్షణమే ఏప్రిల్ చివరి వరకు నీటిని ప్రభుత్వం అందజేస్తే పంటలను కాపాడుకోవచ్చని కోరుతూ మండల తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మెమోరాండం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య,ఏఐకేఎంఎస్ నాయకులు గడ్డం పాపయ్య, నాగరాజు, బద్దం శంబారెడ్డి, శ్రీను, అంజయ్య,లింగరాజు,పిట్టల పెంటయ్య పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదల పాలిట ఒక వరం

..నూతనకల్.. మార్చి 26 ప్రభాతవార



.సీఎం సహాయనిధి పేదల పాలిట ఒక వరమని మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నల్లెడ తిరుమల్ రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశానుసారం సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆత్మకూరు (ఎస్) మండలం రామన్నగూడెం (ఏపూర్) గ్రామానికి చెందిన దొంగల సంజీవరెడ్డికి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును అందజేసి మాట్లాడారు. అనుకోని ప్రమాదాలకు గురైన, అనారోగ్యానికి గురైన నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక గొప్ప వరము అని, పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేంద్రప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

చౌటుప్పల్, మార్చి 26 ప్రభాతవార్త

గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడంలో సర్కార్ ఘోరంగా విఫలం చెందిందని బిజెపి నాయకులు ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 450 రోజులు గడుస్తున్నా ఇచ్చిన హామీలైన మహాలక్ష్మీ పథకం, వృద్ధాప్య, వితంత, వికలాంగ పెన్షన్ల పెంపు, విద్యార్థులకు స్కూటీలు, రైతు బరోసా తదితర పథకాలపై నిరసన తెలుసుతూ ఎస్.లింగోటం గ్రామంలో బుధవారం బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో లబ్దిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను తహశీల్దార్, ఆర్డిఒ, కలెక్టర్లకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కె.అశోక్, దూడల భిక్షం, బత్తుల జంగయ్యగౌడ్, చినుకని మల్లేశం, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, బాతరాజు సత్యం,



రాదారపు సత్తయ్య, కట్ట కృష్ణ, బాతరాజు ఇస్తారి, మునగాల రాజశేఖర్‌రెడ్డి, లగ్గోని పాండు, దిండు భాస్కర్, వంశీ, ఇస్తారి, కేశెట్టి శ్రీనివాస్, చెగురి లింగసానఇవమి, వనం సత్యఆనరాయణ, బాలయ్య, జహంగీర్, భిక్షమయ్య, నరేష్, రాఘవ తదితరులున్నారు.




# పేద ప్రజల ఆశాజ్యోతి ధర్మభిక్షం

చౌటుప్పల్, మార్చి 26 ప్రభాతవార్త



నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, పీడిత ప్రజల విముక్తే లక్ష్యంగా పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత బొమ్మగాని ధర్మభిక్షం అని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి అన్నారు. ధర్మభిక్షం 14వ వర్ధంతి వేడుకలను బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తంగడపల్లి క్రాస్ రోడ్డులో గల ధర్మభిక్షం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు సార్లు ఎమ్మెల్యేగా, రెండు పర్యాయాలు ఎంపీగా పనిచేసి ఈ ప్రాంత అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి ఎనలేని సేవలు అందించారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, గీత పనివాళ్ల సంఘం నాయకులు నీళ్ల భిక్షపతి, టంగుటూరి రాములు, పిల్లి శంకర్, రొండి నర్సింహా, బత్తుల సుధాకర్, దాసరి అంజయ్య తదితరులున్నారు.

# ఘనంగా ధర్మభిక్షం వర్ధంతి వేడుకలు

చౌటుప్పల్, మార్చి 26 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధులు మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత బొమ్మగాని ధర్మభిక్షం 14వ వర్ధంతి వేడుకలను బుధవారం గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గౌడ పనివారులు, గౌడ వృత్తిదారులకు చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. గౌడ సంఘం నాయకులు బత్తుల లక్ష్మయ్య, తోర్పునూరి వెంకటేశం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, బత్తుల లక్ష్మయ్యగౌడ్, టి.మల్లేశం, మొగుదాల రమేష్‌గౌడ్, సందగళ్ల విజయ సతీష్, బొడిగె బాలక్రిష్ణగౌడ్, సుర్వి నర్సింహా, ఊడుగు మల్లేశంగౌడ్, అశోక్, లింగస్వామి, రవి, నాగరాజు, లింగస్వామి, మహేష్, శివ, మామిడి శివకుమార్, రమేష్, కిరణ్, అశోక్, వెంకటేశం, మునుకుంట్ల జంగయ్య, చింతకింది గణేష్, వర్కాల రవి,



ఊడుగు కృష్ణ, గుండు రాజు, అంతటి రాజేష్, మొగుదాల రమేష్ తదితరులున్నారు. ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, సందగళ్ల సతీష్, సుర్వి నర్సింహాగౌడ్, తోర్పునూరి మల్లేశం, ఊడుగు రమేష్‌గౌడ్, బత్తుల స్వామి, మునుకుంట్ల జంగయ్యగౌడ్, మహేష్‌గౌడ్, నాగరాజుగౌడ్, సుర్వి కిరణ్ తదితరులున్నారు.

# బాధిత కటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్, మార్చి 26 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు అనారోగ్యాలకు గురి కాగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి బుధవారం వారివారి ఇండ్లను సందర్శించి పరామర్శించారు. కొయ్యలగూడెంకు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం యాదగిరి గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం డి.నాగారంకు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దోనూరి జంగారెడ్డి అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని అండగా నిలుస్తానన్నారు. అనంతరం పీపల్‌పహాడ్‌కు చెందిన బిఆర్ఎస్‌వై నాయకులు ఎర్ర నరేష్ యాదవ్ రోడ్డు ప్రమాదానికి గురి కాగా అతడి నివాసానికి వెళ్లి పరామర్శించి అండగా ఉంటానని మనోధైర్యంను కల్పించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసి సభ్యులు పెద్దిటి బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్, కొత్త పర్వతాలు, మాచర్ల కృష్ణ, కల్లెం శ్రీనివాస్‌రెడ్డి, కొండ యాదగిరి, మహేశ్వర్‌రెడ్డి, చిన్నం బాలరాజు తదితరులున్నారు.

# డిసిపిని సత్కరించిన సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డా॥శివప్రసాద్

చౌటుప్పల్, మార్చి 26 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జోన్ డిసిపిగా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన అక్షాంశ్ యాదవ్‌ను బుధవారం తెలంగాణ హోమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డా॥చినుకని శివప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు దోహపడే హోమియో మెడిసిన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేసన్ అధ్యక్షులు చినుకని యువరాజు తదితరులున్నారు.

# వర్షపు నీటిని ప్రతి ఒక్కరు ఒడిసిపట్టుకోవాలి

## అదనపు కలెక్టర్ వీరారెడ్డి

చౌటుప్పల్, మార్చి 26 ప్రభాతవార్త




వర్షాకాలంలో వర్షపు నీటిని ప్రతి ఒక్కరు ఒడిసిపట్టుకోవడంతోనే తాగునీటి ఎద్దడిని అరికట్టవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. చౌటుప్పల్‌లోని రైతు వేదిక వద్ద బుధవారం జల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాటర్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ డైరెక్టర్ జ్యోతికుమార్, జ్యోతి కుమారిల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని తాగునీటి సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు విధిగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడంతో వర్షపు నీరు భూగర్భంలోకి వెళ్లి భూగర్భ జలాలు పెంపొందించుకునేందుకు అవకాశం ఉందన్నారు. జిల్లా ఫారెస్టు అధికారి పద్మజా రమణ మాట్లాడుతూ చెట్లను విరివిగా పెంచకోవడంతోనే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, దీంతో భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. హార్టికల్చర్ అధికారిణి సుహాసిని మాట్లాడుతూ డ్రిప్ పద్దతిలో తక్కువ నీరు ఉపయోగించుకుని ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడంతో అధిక లాభాలు పొందవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు రాజారాం, ఎస్.శోభారాణి, గోపాల్, నర్సింహారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, తహశీల్దార్, హరిక్రిష్ణ, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, ఆర్ఐలు, షార్ప్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిమ్స్ లో చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు

బీబీనగర్, మార్చి 26 ప్రభాతవార్త



:బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలో చిన్నారులకు నాణ్యామైన వైద్య సేవలు అందించడంలో మైలురాయికి చేరుకున్నట్లు ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో 1500 మంది చిన్నారులకు వైద్య సేవలు అందించిన సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీవీకే ఈఎంఆర్ఐ ఎమర్జెన్సీ మెడిసిన్ లెర్నింగ్ సెంటర్ రిసర్చ్ డైరెక్టర్ డాక్టర్ జి వి రమణ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పీడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ ఎయిమ్స్ అత్యుత్తమ కేంద్రంగా మారడానికి దాని నిబద్ధతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రావు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు పౌష్టిక ఆహారాన్ని స్వీకరించాలి

చౌటుప్పల్, మార్చి 26 ప్రభాతవార్త



గర్భిణీలు క్రమం తప్పకుండా పౌష్టిక ఆహారంను తీసుకోవడంతోనే తల్లీ, బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. అమ్మకు భరోసా కార్యక్రమంలో భాగంగా బుధవారం చౌటుప్పల్‌లోని శివాజీనగర్‌లో గల మమత గర్భిణీ స్త్రీ ఇంటికి వచ్చి సమతుల్య ఆహారంను అందజేశారు. క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి వైద్య సేవలు పొంది సాధారణ కాన్పు అయ్యేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిక్రిష్ణ, ఎంపిడిఓ సందీప్‌కుమార్, వైద్యాధికారి డా॥కాటం రాజు, ఆర్ఐ సుధాకర్, సత్యనారాయణ,, లక్ష్మీ, బాలశ్రీ, లావణ్య, శ్యామల, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ఫీరియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

## -డిగ్రీ, పీజి కళాశాలల ఉపాధ్యక్షుడు మెండు వెంకట్‌రెడ్డి



మిర్యాలగూడ, మార్చి 26 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీకళాశాల యాజమాన్యాలకు 4ఏళ్ల ఫీ రియంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలనిమహాత్మాగాంధీ యూనివర్సిటీ డిగ్రీ, పీజీ కళాశాలల ఉపాధ్యక్షుడు మెండు వెంకట్‌రెడ్డి కోరారు. బుధవారం మహాత్మాగాంధీ యూనివర్సిటీపరిధిలో డిగ్రీకళాశాల యాజమాన్యాల ప్రతినిధి బృందం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులకు ఫీ రియంబర్స్ మెంట్ పథకం కింద ప్రభుత్వంఅందించే ఆర్టీఎఫ్,ఎంటిఎఫ్‌లు గత నాగేళ్ల నుండి చెల్లించకపోవడంతో పేద విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నట్లు ఆయన తెలిపారు. నిరుద్యోగ భృతి పట్టభద్రులైన యువత స్వతహాగా స్థాపించుకున్న డిగ్రీకళాశాలల్లో విద్యార్థుల నుండి ఎలాంటి ఫీజు వసూలు చేయవద్దని, విద్యార్థులకు ఫీజు ప్రభుత్వం చెల్లింస్తుందని, తమ విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తున్నట్లు తెలిపారు. నిర్ణీత సమయంలో రాకపోవడంతో ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవడంతో పాటు అధికంగా ఉన్న పరీక్ష ఫీజులను చెల్లించకలేక విద్యను మధ్యలో వదిలేస్తున్నారన్నారు. కళాశాలల యాజమాన్యాలకు భవన అద్దె వేధింపులు, ఉద్యోగుల జీతాల కొరకు వత్తిడితో వారి సహాయ నిరాకరణ కనీస ఖర్చులను నిస్సాయస్థితిలో ఉన్నాయన్నారు. ఆయన వెంట తెల్ల ధనుంజయ,కోలా శ్రీనివాస్, దామర శ్రీనాథ్, కళాశాల అధ్యాపక బృందం తదితరులున్నారు.

# అర్టీసి అధ్వర్యంలో తలంబ్రాల బుకింగ్



మిర్యాలగూడ, మార్చి 26 ప్రభాతవార్త

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ తలంబ్రాలను ఇంటి వద్దనే పొందేందుకు అర్టీసి అధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు డిపో మేనేజర్ రాంమోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ఈ మేరకు కరపత్రాన్ని అవిష్కరిస్తూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ-మిర్యాలగూడ డిపో అధ్వర్యంలో లాజిస్టిక్ సేవా విభాగంనిర్ణీత సేవ వారు సుమారు సుమారు రూ.151లను చెల్లించి నేరుగా ఇంటి వద్దనే వాటిని పొందే అవకాశం కల్పిస్తుందన్నారు.బుకింగ్ చేసుకోవాల్సిన వారు సెల్: 915429 8693,9666931799 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ యాదగిరి, డిఎంఈ పి.నాగేశ్వర్‌రావు, ఎఆర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ ని ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలి

## మండలవైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్



హుజూర్‌నగర్ రూరల్,మార్చి 26,ప్రభాతవార్త:

క్యాన్సర్ లక్షణాలు ఉన్న వారు ఈనెల 28 న కోదాడ కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ లో నిర్వహించు క్యాన్సర్ నిర్ధారణ శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ కోరారు. బుధవారం మండలంలోని లింగగిరి పిఎచ్‌సి లో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ నిరంతరఅలసట, ఆకలిలేకపోవడం, బరువుతగ్గడం,జ్వరం,రాత్రివేళ చెమటలు, శరీరంలోఏదైనా భాగంలో గడ్డలు లేదా వాపు, స్త్రీలలో రొమ్ములలో గడ్డలు,రొమ్ములలో నొప్పి క్యాన్సర్ లక్షణాలు కావచ్చని చెప్పారు.క్యాన్సర్ ను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలని లక్షణాలున్న వారు అందుబాటులో ఉన్న ఆశా కార్యకర్తలను సంప్రదించాలన్నారు.ఆదిలోనే క్యాన్సర్ ను నిర్ధారించుకోవడం ద్వారా ఆ మహమ్మారిని రూపుమాపవచ్చని చెప్పారు.సమావేశంలో డాక్టర్ శ్రీ ప్రియ,సిఎచ్‌ఓ పద్మ,నర్సింగ్ఆఫీసర్లు రత్న, మేరి,ఎరగాని శివ,ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

## ఎఇ రవీందర్‌రెడ్డి

మిర్యాలగూడ, మార్చి 26 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలో ఈనెల 27న ఉదయం 7:30గంటల నుండి 9గంటల వరకు 33/11 కెవి సబ్‌స్టేషన్ మిర్యాలగూడనుండి వచ్చే అశోక్‌నగర్, శాంతినగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లుమిర్యాలగూడ టూటౌన్ విద్యుత్ ఎఈ ఎన్.రవీందర్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ అయా ప్రాంతాల వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి అధికారులకు సహకరించాలన్నారు.

# సిఎం సహాయ నిధి పేదలకు వరం

మిర్యాలగూడ, మార్చి 26 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిదని మాజీ ఎంపిటిసి వంకాయలపాటి రత్నకుమారిచలపతిరావు అన్నారు.బుధవారం మి ర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామానికి చెందిన బైరోజు వెంకటేశ్వర్లుకు రూ.60వేల సిఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి(బిఎల్ఆర్) సహకారంతో పేదలందరికి కార్పొరేట్ వైద్యం అందించే విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అయన వెంట కాంగ్రెస్ నాయకులు పేలపోలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లులున్నారు.

# సాయిధ పోరాట యోధుడు దుంపల మల్లారెడ్డి స్ఫూర్తిని కొనసాగిద్దాం

## సిపిఎం జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్



భువనగిరి రూరల్ మార్చి 26 ప్రభాతవార్త

:తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సిపిఎం ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు, భువనగిరి డివిజన్ కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ దుంపల మల్లారెడ్డి 19వ వర్ధంతి సందర్భంగా స్థానిక మల్లారెడ్డి మెమోరియల్ భవనంలో బుధవారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ ఆనాడు దొరలకు, జాగిరిదారులకు వ్యతిరేకంగా కామ్రేడ్ మల్లారెడ్డి అనేక ఉద్యమాలు చేసి దున్నేవాడికే భూములు అని పేదలకు భూములు పంచి, గీసే వారికి చెట్టులు సాధించి, అన్ని వర్గాల హక్కుల కోసం ఆయన ప్రజల పక్షాన పోరాడిన మహాయోధుడని అన్నారు. వారి పోరాట స్ఫూర్తి నేటియువతరానికి, ప్రజలకు ఆదర్శమని అన్నారు. నేడు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కలిసివున్న ప్రజల మధ్యన మతోన్మాదం పేరుతో విభజన తీసుకొస్తున్నారని అన్నారు. మరోపక్క కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పేదల పైన భారం మోపుతూ ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి దేశ ప్రజల బాగు కోసం కాకుండా దేశంలో ఉన్న కొంతమంది పెట్టుబడుదారుల బాగు కోసం పనిచేస్తుందని ఎద్దేవ చేశారు. దేశంలో ప్రజలకు అనేక రకాలుగా హక్కులు కల్పిస్తున్న , అందుగా ఉంటున్న భారత రాజ్యాంగాన్ని కూడా ఎత్తివేయాలని, మార్చాలనే కుట్రలు బిజెపి చేస్తుందని ఈ కుట్రలను ప్రజలందరూ నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు దుంపల మల్లారెడ్డి స్ఫూర్తితో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి , పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కమిటీ సభ్యులు వల్దాసు అంజయ్య, సిపిఎం జిల్లా కార్యాలయం కార్యదర్శి వి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఒంటిపై పెట్రోల్ పోసుకొని అంటించుకున్న వైనం


## హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన పోలీసులు

మిర్యాలగూడ, మార్చి 26 ప్రభాతవార్త

పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట బుధవారం రాత్రి మందు బాబు వీరంగం ఆడాడు. మద్యం మత్తులో ఒంటిపై పెట్రోల్ పోసుకొని అంటించుకోవడంతో గాయాల పాలయ్యాడు. గమనించిన పోలీసులు మంటలను ఆర్పి వేసి చికిత్స నిమిత్తం హుటాహుటిన మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక సమాచారం మేరకు పట్టణంలోని బంగారుగడ్డకు చెందిన గుంటోజు మధుబాబు గతంలో లారీ డ్రైవర్ గా పనిచేసేవాడని తెలిసింది. భార్య కొన్నేళ్లుగా విడిగా ఉంటుందని, దీంతో తల్లి జయమ్మ తో కలిసి ఉంటున్నట్లు తెలిసింది. మద్యానికి బానిసైన మధు కొంతకాలంగా ఆస్తి తన పేరిట పెట్టాలంటూ తల్లిని వేధిస్తున్నట్లు సమాచారం ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు తల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్కు రాక ఆమె వెంటే అనుసరించిన మధు స్టేషన్ బయట అకస్మాత్తుగా ఈ అఘాయిత్యా నికి పాల్పడటంతో గమనించిన స్థానికులు పోలీసులు మంటలను ఆర్పి వేశారు. గాయాల పాలైన అతన్ని చికిత్స కోసం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# మంత్రివర్గ విస్తరణలో మైనార్టీలకు అవకాశం కల్పించాలి

రామన్నపేట, మార్చి 26 ప్రభాతవార



తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణ లో మైనార్టీలకు అవకాశం కల్పించాలని టిపిసిసి రాష్ట్ర మైనార్టీ సెల్ వైస్ చైర్మన్, రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానికి లేఖ రాసినట్లు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన తరుణంలో మైనార్టీలు అత్యంత కీలకపాత్ర పోషించాలని ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విన్నవించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఉపముఖ్య మంత్రి పదవి కూడా మైనార్టీలకు ఇవ్వాలని, అలాగే నామినేటెడ్ పదవులను మైనార్టీలకు కేటా యించాలని ఆయన కోరారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కరిగే లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ లకు లేఖ రాసినట్లు జమీర్ తెలిపారు

# వేధింపులకు పాల్పడితే శిక్ష తప్పదు వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

## ఎస్పీ నరసింహ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



వేదింపులకు, దాడులకు గురైన వారికి బరోసా, ధైర్యం కల్పించాలని షీ టీమ్స్, భరోసా సెంటర్స్ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మహిళా, పిల్లల రక్షన చట్టాలు, శిక్షల గురించి వివరించాలని భరోసా సెంటర్, షీ టీమ్స్ సిబ్బందిని జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశించారు. జిల్లా కేంద్రం లో జాతీయ రహదారి వెంట గల మహిళా భరోసా సెంటర్, షీ టీమ్స్ కార్యాలయాలను జిల్లా ఎస్పీ బుధవారం సందర్శించి కార్యలయం లో నిర్వహిస్తున్న రికార్డ్స్ ను పరిశీలించారు, సిబ్బంది నిర్వహిస్తున్న పనులు, మహిళల, పిల్లల రక్షణ పట్ల తీసుకుంటున్న చర్యలు, కౌన్సిలింగ్ నిర్వహణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణ ను పరిశీలించి సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు. భరోసా సెంటర్ సిబ్బంది, షీ టీమ్స్ సిబ్బంది జిల్లాలో పని చేస్తున్న తీరును ఎస్పీ కి వివరించారు. దాడులకు, వేదింపులకు గురౌతున్న బాలల పట్ల, మహిళల పట్ల మానవతా దృక్పదం తో పని చేయాలి, వారికి సామాజిక అభద్రతా భావం ఏర్పడకుండా ధైర్యం కల్పించాలి, ఎప్పటికప్పుడు న్యాయ సహాయం అందించాలి, వైద్యం, మానసిక ధైర్యం కల్పించాలి అని ఎస్పీ గారు అన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో, పట్టణాలు, కాలనీలలో భద్రత చట్టాల అమలు గురించి, పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి, రద్ది ప్రాంతాల్లో ఆకతాయిలపై నిగా ఉంచాలి, విద్యాసంస్థల్లో కమిటీలు ఏర్పాటు చేయాలి ఎలాంటి సమస్య వచ్చిన, వేదింపులు జరిగిన సమాచారం వచ్చేలా నిఘా ఉంచాలి అని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేదింపులు, అత్యాచారం, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు, పిల్లలకు ఒకే చోట న్యాయపరమైన, వైద్యం పరమైన సదుపాయాలు, సామాజిక భద్రత, నైతిక భద్రత, మానసిక ధైర్యం, అవసరమైన వారికి చదువు ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ, బాధితులకు మనోధైర్యం కల్పించే విధంగా రాష్ట్ర పోలీసు మహిళ అండ్ చెల్డ్ వెల్ఫేర్ అధ్వర్యంలో జిల్లా బరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగినదని జిల్లా ఎస్పీ అన్నారు. బరోసా సెంటర్, షీ టీమ్స్ యొక్క విధి విధానాలు, లక్ష్యాలు, ఉద్దేశం, లైంగిక దాడులకు గురైన మహిళల, బాలల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంరక్షణ చర్యలు, కల్పించాల్సిన భద్రత మొదలగు అంశాలపై, కళాశాలల్లో విద్యార్ధులకు, సమాజంలో మహిళల భద్రత, రక్షణ చట్టలపై నిర్వహించాల్సిన అవగాహన కార్యక్రమాలు గురించి బారోసా సెంటర్, షీ టీమ్స్ సిబ్బందికి వివరించారు. వేదింపులపై ధైర్యంగా పిర్యాధు చేయాలని కోరారు. మహిళల, బాలల రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి, ఎవరైనా వేదింపులు, లైంగిక దాడులకు పాల్పడితే జైలు శిక్షలు తప్పవు అని ఎస్పీ హెచ్చరించారు. పిల్లలపై లైంగిక దాడులు పోక్సో చట్టం కేసుల్లో జీవితకాలం శిక్షలు పడుతున్నాయి అన్నారు. సాంకేతికత ఆధారాలతో నాణ్యమైన దర్యాప్తును చేస్తున్నాము, ఫాస్ట్ ట్రాక్ లో మాదిరిగా నేరాల్లో త్వరగా శిక్షలు అమలైయ్యేలా పోలీసు శాఖ పని చేస్తున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట బారోసా సెంటర్ ఎస్సై మోనిక, షీ టీమ్స్ ఎస్సై నీలిమ, ఏఎస్ఐ లు సైదాభి, సాలయ్య, బారోసా సెంటర్, షీ టీమ్స్ సిబ్బంది ఉన్నారు.

# పండుగ వాతావరణం లో సన్న బియ్యం పంపిణీ

## ఈనెల 30న ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

రేషన్ షాప్ లలో మామిడి తోరణాలు, పూల దండలు కట్టి పండుగ వాతావరణం లో సన్నబియ్యం పంపిణి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశమందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సన్న బియ్యం పంపిణి గురించి రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉగాది రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హుజూర్ నగర్ లో సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఏప్రియల్ 1 నుండి ప్రతి రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణి చేయాలని సూచించారు. సూర్యాపేట రైతులు పండించిన పంట మిల్లులో మర ఆడించి సన్నబియ్యం ను సూర్యాపేట పేదలకి పంపిణి చేయటం చాలా సంతోషంగా ఉందని గతంలో తినడానికి ఆహారం లేక ఇతర దేశాల నుండి అందరూ ధాన్యాలు దిగుమతి చేసుకున్నాం కానీ నేడు సూర్యాపేట జిల్లా నుండి 10 నుండి 15 రకాల సన్న దొడ్డు రకం వడ్లను పండించి ఇతర జిల్లాలకి, రాష్ట్రాలకి ఎగుమతి చేసే స్థాయి కి ఎదిగామని ఇది విప్లవాత్మక మార్పు అని కలెక్టర్ అన్నారు. దొడ్డుబియ్యం చాలా మంది తినకుండా వివిధ మార్గాలలో దుర్వినియోగం అయినాయనితెలంగాణలో ప్రజలు సన్నబియ్యం ఎక్కువ తింటారు కాబట్టి ప్రభుత్వం పేదలందరికీ సన్నబియ్యం ఉచితంగా పంపిణి చేసి ఆకలి తీర్చేందుకు సన్నబియ్యం ఇస్తుందని ఎట్టి పరిస్థితిల్లో సన్నబియ్యం స్థానం లో దొడ్డుబియ్యం ఇవ్వకూడదని సన్నబియ్యంలో ఎఫ్ ఆర్ కె (పోర్ట్ ఫైడ్ రైస్ కేర్నల్స్)



పోషకాలతో కూడిన గుళికలు ఉంటాయని అవి ప్లాస్టిక్ బియ్యం కావని ప్రజలకి డీలర్లు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ పాస్ మిషన్ ద్వారా రేషన్ కార్డులో ఎంతమంది ఉంటే అంతమందికి మనిషికి 6 కేజీ ల చొప్పున ఉచితంగా పంపిణి చేయాలని, తూకంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని అన్నారు. ఏప్రియల్ 1 వ తేదీనాడు జిల్లాలోని 610 షాప్ లు తప్పకుండా ఉదయం 8 గంటల నుండి బియ్యం పంపిణి ప్రారంభించాలని జనాలు ఎక్కువ వస్తారు కాబట్టి ఏర్పాట్లు చేసుకోవాలని రేషన్ షాప్ లను సివిల్ సప్లై అధికారులు పరిశీలించాలని, ఈ పాస్ మిషన్ లో ఏమైనా సమస్య ఏర్పడితే పై అధికారులకి తెలియపర్చాలని అన్నారు. తదుపరి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం దొడ్డు బియ్యం స్థానం లో సన్న బియ్యం పంపిణి చేస్తుందని, అన్ని దానాలలో అన్నదానం గొప్పది కాబట్టి పేదవాడి ఆకలి తీర్చే సన్నబియ్యం పంపిణి మహోత్మక కార్యక్రమంలో రేషన్ డీలర్లు కీలక పాత్ర పోషించి ఎలాంటి సమస్య లేకుండా పేదలకు బియ్యం పంపిణి చేయాలని ఏప్రియల్ 1 నుండి 15 వ తారీఖు వరకు ఉదయం 8 నుండి 11 వరకు సాయంత్రం 5 నుండి 8 వరకు సమయపాలన పాటిస్తూ వందశాతం పంపిణి చేయాలని తెలిపారు. డి ఎస్ ఓ రాజేశ్వర్, డి ఎం ప్రసాద్, సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు, తహసీల్దార్ లు, డి టి లు, రేషన్ డీలర్ల్, సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మినర్సింహ్మస్వామి హుండి అదాయం లెక్కింపు

మిర్యాలగూడ, మార్చి 26 ప్రభాతవార్త

దామరచర్ల మండలంలో ప్రసిద్ధ సంగమ క్షేత్రమైన వాడపల్లి శ్రీ లక్ష్మినర్సింహ్మస్వామి దేవాలయంలోబుధవారం హుండి లెక్కిపు కార్యక్రమాన్ని చేపట్టారు. దేవాదాయశాఖ మిర్యాలగూడ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు పర్యవేక్షణలోహుండిలు లెక్కించగా మూడు నెలలకు గాను ఒకలక్షా7వేల 869ల అదాయం సమకూరినట్లు అలయ కార్యనిర్వాహణాధికారిణిబి.జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు పూజారులు, భక్తులు పాల్గొన్నారు.



# సిఎం రేవంత్‌రెడ్డి సభకు విస్తృత ఏర్పాట్లు

### ఏర్పాట్ల పనుల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

### భద్రతా ఏర్పాట్లను సమన్వయం చేస్తున్న జిల్లా ఎస్పీ నర్సింహ

### సిఎం బహిరంగ సభ స్థలి ఏర్పాట్లు ముమ్మరం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 26 ప్రభాతవార్త





హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పర్యటన, బహిరంగ సభ ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. గతరెండు రోజులుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నర్సింహ, ఇతర అధికారులు సిఎం పర్యటన ఏర్పాట్లను దగ్గరుండి పనులు చురుగ్గా నిర్వహిస్తున్నారు. పట్టణంలో ఫణిగిరి గట్టుకు వెళ్లే రహదారిలో ఉన్న ఖాళీ స్థలంలో సిఎం



బహిరంగ సభను నిర్వహించేందుకు నిర్ణయించి ఇక్కడ అన్ని రకాల పనులనువివిధ శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రత్యేక పరిశీలనతో పనులు వేగవంతం చేస్తున్నారు. ఫణిగిరిగట్టు వద్ద హెలిపాడ్ ద్వారా సిఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు వచ్చే రహదారి మొత్తం చుట్టుపక్కల ఉన్న కంపచెట్లను తొలగించడంతోపాటు గుంతలను పూర్తిగా పూడ్చి రహదారిని ప్రయాణానికి అన్ని విధాలా అనుకూలంగా మారుస్తున్నారు. ముఖ్యంగా పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా పలుచోట్ల పార్కింగ్ ప్రదేశాలను ముందస్తుగాగుర్తించి వాహనాలను పార్కింగ్ చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బహిరంగ సభాస్థలి పూర్తిగా టిప్పర్ల ద్వారా మట్టిని తరలించి రెండు రోజులుగా చదును చేయించి బుధవారం రాత్రి నుంచి సభకు సంబంధించిన స్టేజీ, బారికేడ్లు, సభ మొత్తానికి లైటింగ్ పనులను ప్రారంభించారు. సభకు 2 లక్షల నుంచి 4లక్షల వరకు ప్రజలు వస్తారని అంచనా వేసి అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయడంలో అధికారులు యుద్ధప్రాతిపదికన పనులు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. సభాప్రాంగణంలో విఐపి గ్యాలరీతోపాటు ప్రెస్, స్థానిక అధికారుల గ్యాలరీ, సభకు వచ్చే పార్టీ నాయకుల, ప్రజలకు ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేయడంతోపాటు వేసవిలో సభకు వచ్చేవారు ఇబ్బంది పడకుండా పంచాయితీ సిబ్బంది ద్వారా ప్రత్యేకంగా చల్లటి మజ్జిగ, మంచినీరు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు వి.శ్రీనివాసులు, కె.సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, విద్యుత్‌డీఈ వెంకట కృష్ణయ్య, తహసిల్దార్లు నాగార్జున కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, సిఐ జి.చరమందరాజు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, సంపత్‌రెడ్డి, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, తదితర నాయకులు సిఎం పర్యటన ఏర్పాట్ల పనులను పరిశీలనలో పాల్గొన్నారు.